ఇందున్న పాత్రలు.

పురుషులు.

1 సూత్రధారుడు
2 నటుడు
3 బలరాముడు
4 సాత్యకుడు
5 భీష్ముడు
6 కృష్ణుడు
7 అభిమన్యుడు = అర్జునపుత్త్రుడు
8 సంబారుడు = అభిమన్యుని పెదుక చెలికాడు
9 ఘటోత్కచుడు = భీముని కుమారుడు
10 నారదుడు = ముని
11 విష్ణుశర్మ = కౌరవపురోహితుడు
12 రామావధాని = బలరాముని పురోహితుడు
13 దుర్యోధనుడు = కౌరవాధిపతి
14 లక్ష్మణుడు = దుర్యోధనుని కుమారుడు
15 సుత్రాముడు = దేవేంద్రుడు

స్త్రీలు.

రేవతి = బలరాముని భార్య
శశిరేఖ = బలరాముని కుమార్తె
చంద్రిమణి = దాసి
రుక్మిణి = కృష్ణునిభార్య
సుభద్ర = అర్జునుభార్య
[illegible]
[illegible] } శశిరేఖ చెలికత్తెలు
హిడింబి = ఘటోత్కచుని తల్లి

దైవప్రార్థన

సీ॥ స్వర్లోకవాసివౌ జనకనీ నామంబు
నిర్మలంబగుగాక నీదు రాజ్య
మరుదెంచుగాక నీ స్వాంతంబు పరలోక
విధమున భువినిర వేరుగాక
నన్నదీయంబగు నను దినాహారంబు
ఈ వేళను నను గ్రహింపు మాకు
మా ఋణస్థుల మేము క్షమించినట్లు మా
ఋణముల నీవు క్షమింపుమయ్య
మమ్ము శోధన పాలుగా జమ్మకాక
కీడను జనుబారికిని తొలంగింపుము మరియు
స్వర్గరాజ్యంబు బలిమి నీ సకలమహిమ
ఘనతయు నీకు నిరతంబు నగుగాక.

తథాస్తు.



మార్కండేయస్వామినే నమః

శశిరేఖా నాటకము.



— నాంది —

పంచపదవృత్తము.

(కామాచిరాగము, ఆదితాళముమీదఁ గీర్తనగాఁ బాడవచ్చును

హైమవతీచంద్రానన కింభుం డలహిమగిరిలటి విధవసియింపం
గామ మెలర్పం జిత్తమునందుఁ గ్గునమగుఃభిరతి గడలుకొనంగన్
నేమముదాల్పన్ భామినియందు న్నిరతిపోడమఁగను నిరతిశయంబై
యామె వివాహం బైనమహోత్సం డభిలషితములను నవరతంబున్

ప్రస్తావన.

(నాంద్యంతమున సూత్రధారుఁడు)

సూ — (ఆకాశమును జూచి) తల్లి సరస్వతీ! నాకు గుర్వాహమయినదయ్యును దావకవిదేశానుసారంబుగ, సకలభావా సారస్యపిగులును, నవరసపరిజ్ఞానశోభితులును నగు నీసభాసదుల చిత్తముల రంజింపఁజేయుభారముఁ బూనియుంటి. కాదు. కాదు. ఇట్లననేల! నన్ను నియోగించిన నీవు నాచెంగటనుండి ప్రయోగము నడిపించుమంద నాకేటిభారము!

గీ॥ ఆమ్రఫలముల రసమును నారగించి। బీజమును విడుపోల్కి పామాజికులును,
వివరపుగ్రహణాసక్తి వరలుచుండఁ। దోలఁగవిడువరె యించుకదోషమున్న. 2

నాతోడి కుశీలవులును సాక్షాద్భారతీశిక్షితులయి తన్ముఖములోయున మృదు మధుర వాక్చతురులయి నిరర్గళ ప్రయోగదక్షులయి నా యింగితముం దెలిసి సంచరించువారు గావున—

(అర్ధోక్తియందు నేపథ్యమున) ఔరౌను.

పారిపా— ఆహా. ఇంగితమునే కాదు సమయముం గూడఁ దెలిసి నటుఁడు వచ్చుచున్నాఁడు.

నటు— (ప్రవేశించి) బావా! నీవు పలుకువాక్యములయందు సరస్వతీ యెద్దియో నీ కానతిచ్చినట్లు వినఁబడె. వినఁదగుదు నేని ఆయానతి వినఁగోరెద.

సూత్ర— నీకంటె నా కాప్తు లెవరు? నాతో నద్దేవి యిట్లు వచించె. వత్సా! ఇంత కుము న్నాంధ్రభాషయందు రూపకములు విరళముగనున్నవి. అవియు రసవిరుద్ధ పరుష నాట్య భూయిష్ఠములును, గలకలధ్వని ప్రధానములును, విధేయరస నిరాదరములును, పామరజనమాత్ర హృద్యములునయి యుండుటంబట్టి నాకుఁ దల యెత్తి హృద్యకవితాధురీణుఁడగు కవిని నెమకి నెమకి.

మ॥ బహుళగ్రంథవిధాతయై హారితసద్వంశ్యుండు సత్కీర్తి ధూ
ర్వహుఁడై యొప్పు భుజంగరాయకవి వక్త్రంబుం బ్రవేశించి చి
త్రహరిశ్చంద్ర సమాఖ్యనాటకముఁ బెద్దల్మెచ్చఁ జేయించి స
న్మహితంబౌ శశిరేఖ పెండ్లికథ క్రొత్తల్మించఁ జేయించితిన్. ౪

ఆరూపకమును నీవు యథోచిత రసాభినయచతురులగు నీవర్గము వారింగూడి యనుకూలముగఁ బ్రయోగించుమని.

నటు— బావా! ఈ నాటకము నింత కైవారము సేయఁ గతంబేమి

ఆ॥ నటనమునకు గీతనైపుణ్యమునకును । దగినవృత్తజాతి తరుచుగలుగ
నితరకవులు వాని నెంచి రచించుట । కాదరంబుఁ బూన రనుట నచట.

ఈ నాటకమందో వృత్తవైచిత్ర్యమే గాక తత్తద్రసములు యథోచితముగఁ గాన్పించుచున్నవి ఎట్లన—

సీ॥ అల సుభద్ర రమేశు నభ్యర్ణమున కేగి కడు విలపించుచోఁ గరుణరసము
మందారకుం డభిమన్యుతో వికటోక్తులాడెడిచోటను హాస్యరసము
తరుణిఁ దేరగఁ బోవు తరి ఘటోత్కచుఁడల్క నుద్రిక్తుఁడైనచో రౌద్రరసము
అతఁడు ద్వారకనుండి యలరుఁబోఁడిని దెచ్చు పోలు వెఱఁగించు నద్భుతరసంబు

గీ॥ భీమజుఁడు కౌరవులఁ జిక్కుఁ బెట్టుచోట । వీరము సుయోధనాధులు వెఱచిపాఱు
చోటను భయానకంబును సొంపుమీఱ । నందు శృంగారము ప్రధానమగుచు నలరు.

నటు—అట్లయిన నస్మదీయ నాట్యవిద్యాచాతుర్యమున కనుకూలించిన రూపకము నేఁడొదవుటంబట్టి యతికుతుకము నొందుచు మనవారిలో నెవ్వం డేపాత్రమున కర్హుండని యెంచుచుంటి.

నీవిటు లెంచుచునుండుట । రేవతియును హలియును శశిరేఖకు వరునిన్
ంచు పోల్కె దోఁచెన్ । భావికి ప్రియ కనువుగా వె పాత్రము లెల్లన్.

కావున పోదము రమ్మా.

(నిష్క్రమించిరి.)

ప్రథమాంకము

స్థలము : అంతఃపుర సౌధము.

(రేవతీబలభద్రులు, చంద్రమణి మొదలగు తగు పరివారమును అంతఃపుర సౌధమునఁ
బ్రవేశించుచున్నారు.)

బలరాముఁడు— ఎట్టెట్టు రేవతీ ! నిన్న యేమిజరిగినది ?

రేవతి— మనశశిరేఖ చెలికత్తెలుగూడి బొమ్మలపెండ్లిండ్లు సేయుచు నొకబొమ్మను శశిరేఖయనియు, నొకబొమ్మ నభిమన్యుఁడనియుఁ బేరులుపెట్టి సువ్వటగా నుత్సవముఁజేసిరి.

బల— అప్పుడు శశిరేఖ యెక్కడనేయుండెనా ?

రేవ— అక్కడనేయుండెను. తనకిష్టములేనట్లు సిగ్గుతోఁగూడిన కోపముతోఁ గనుబొమలు ముడిచి " అమ్మాయీ మీరిలాటి యాటలాడిన నే నిక్కడనుండ " నని వాలుగడుగులు వేసినది.

బల— (నవ్వుచున్నాఁడు.)

రేవ— చెలికత్తెలు చేతులుపట్టుకొని తిరుగఁ దీసుకొని వచ్చిరి.

బల— అప్పుడమ్మాయి యేమిచేసినది ?

రేవ— అమ్మాయి చూచియుఁ జూడనట్లు బొమ్మలపెండ్లి యాగునంతవఱకు నూరకున్నది.

బల— ప్రేయసీ ! మన శశిరేఖ కభిమన్యునియం దిష్టమయి యుండునా ?

రేవ— వారిరువురు నొకయింటనే పెరిగి యీడుజోడుగా నుండుటచే నాపిల్లలట్లు చేసిరి గాని వచ్చియు రాని యౌవనములోనుండిన మనపిల్ల యేమి వెల్లడించును.

బల— అలాగున కాదు. నోరు వచించకపోయినను జేష్టలవలన నింగితము దెలియవచ్చును. ఐనను శశిరేఖ యభిప్రాయ మెట్లుండునో కనుగొందము పిల్పింపుము.

రేవ— చిత్తము. (దాసిం జూచి) చంద్రమణీ ! శశిరేఖను బిలుచుకొనిరమ్ము.

చంద్ర— మంచిది. (నిష్క్రమించుచున్నది.)

బల— అమ్మాయికిఁ బెండ్లియీడు వచ్చినది. కావున నే నట్లు సిగ్గుపడుట.

రేవ— ఔను. అమాట నే ననుకొనుచునే యున్నాను.

బల— ఔను గాని తగినవరుఁడు కాన్పించకున్నాఁడు. అందులకై త్రొక్కిళ్ళాడుచున్నాను.

చ॥ సిరియొకఁగూడవచ్చు గులము చేకుఱు, దన్యుఁడు భాగ్యనేనియుఁ
పగసగు దుర్లభం బనియుఁ జాలిన రూప సులభ్యు: శుద్ధియుం
బరగిన సౌర్య మబ్బు: బడివారక కల్గిన విద్యసున్న, యో
ప్పరగుణ ముండినం దరుణభావ సుభావ పసుం బటోదరీ !

ఐనను చంద్రమణి యనేక రాజుల నెఱిఁగినది. దానితో నాలోచించెదము.

(చంద్రమణియు, శశిరేఖయుఁ బ్రవేశించుచున్నారు.)

శశి— (సమీపించి తండ్రిగారికి నమస్కరించుచున్నది.)

బల— రా, అమ్మా రా. (తొడమీఁదఁ గూర్చుండఁబెట్టుకొని) అమ్మా బొమ్మల పెండ్లిండ్లకు జాకబలియైనదా ?

శశి— (సిగ్గుతో నవ్వుచున్నది.)

బల— చంద్రమణీ ! మనయమ్మాయికిఁ దగిన వరుని వక్కాణింపుము. నీవెఱుఁగని రాచవారు లుండరు.

చంద్ర— అసామాన్య లావణ్యాగణ్య యగు శశిరేఖకుఁదగినవరునిఁ జెప్పుట సుకరము గాదు. ఐనను మీ రడిగితిరిగాన నాయెఱిఁగిన కొలఁదిఁ జెప్పెద.

కవిరాజ విరాజితము.

(జంఝూటిరాగము - చాపుతాళము.)

యదుకులభూషణ సజ్జనతోషణ యాశ్రితభాషణ సీరధరా
మదనుసితో నెనయై తగురూపున మాటలసొంపున నేరుపునన్
ముదమిడఁ జాలుచుఁ జూచినమాత్రన ముద్దుమొగంబునఁ జాల్గొనఁగా
మదవతికీడగు నంచుఁదలంచెద మాగధరాజ తనూభవునిన్.

బల— ఈతనికి శౌర్యౌదార్యాదులు గలవని యెంచఁగావున నన్యునిఁబేర్కొనుము.

చంద్ర— తరళ.

(కేదార రాగము - రూపక తాళము.)

కలఁడు మాళవరాజపుత్రుఁడు కామసన్నిభ రూపుఁడుం
గులమునం బలువన్నె కెక్కిన కోమలాకృతి యుక్తుఁడుం
బెలుచనా సిరిచే జగంబునఁ బేరుకెక్కిన మేటియున్
లలనకుందగువాఁ డటంచుఁదలంతు మీమది యెట్టులో.

బల— విద్యాశౌర్యములులేని యీతఁడు మనశశిరేఖ కుద్దియగునా ?

చంద్ర— అట్లయిన మఱియొకనిం జెప్పెద వినుము.

చంద్రవర్త్మవృత్తము.

అంగరాజసుతుఁ డాతతధనముల్ । మంగళాకృతియు మాన్యగుణములున్
బొంగ నుక్కుగల పోటరి యతఁడీ । యంగనామణికి నర్హుఁడగు నొకో.

బల— విద్యచేఁ బేరెక్కని యుక్కు పెక్కుగలిగిన లెక్కయే ! ఇంకొక్కని వక్కాణింపుము.

చంద్ర—

గీ॥ పెక్కుసంపదచేతఁ బేరెక్కువాఁడు । సరసతకు నాస్పదంబును శౌర్యశాలి
విద్య లెన్నేనియును నేర్చి వెలయుశంగ । రాజతనయుండు దగునేమొ రాజముఖికి

రేవ— చంద్రమణీ ! ఈతనికి నీవు చెప్పిన గుణములలోఁ గులరూపంబులు కొఱతయై తోఁచుచున్నయవి.

బల— వరాన్వేషణము మిక్కిలి ప్రయాసము. ఒకటియుదిరిన నొకటి కుదురదు. కూడి నంతవట్టు బహుగుణయుక్తు నొక్కని జక్కఁగా విచారించి చెప్పుము.

మయూర రుతము.

చంద్ర— (హంసధ్వని రాగము - ఏకతాళము.)

జనమాన్యుండున్ ఘనజన్యుండున్ । సద్గుణగణ్యుం డభిమన్యుండున్
గుణధుర్యుండుం బటుశౌర్యుండున్ । గోరుచివర్యుం డతిధైర్యుండున్
మనగృహమందుం దలలే కెందున్ । మానినిపొందుం గన ముదమందున్
గనుఁగొన నేలా యితరులఁ జాలా । కాంచనచేలా గ్రజవరశీలా.

శశి— (ముఖవికాసముతోఁ దలవంచుచున్నది.)

చంద్ర— (రేవతికి శశిరేఖం జూపి కన్ను గీటుచున్నది.)

బల— వీనికేమి మఱియొకనిం జెప్పుము.

ర గ డ.

చంద్రి— (కేదార రాగము - అటతాళము.)

మహితుఁడై తగు రాజరాజకుమారుఁడు స్వరరూపశాలియు
బహుళధన సంపత్తినొప్పిన భాగ్యవన్మకుటాభమాళియుఁ
బరఁగు గాఁడల లక్ష్మణుం డను బంధువర్గములోని వాఁడగు
గురుకులంబునఁ బుట్టినన్నియుఁ గొన్న వాఁడెలనాగ కీడగు. 18

బల— మంచిది చూతము, అమ్మా శశిరేఖా ! లక్ష్మణుఁ డెల్లవిధముల నీడగువాఁడు. నీవు వానియం దిష్టమగువా ?

శశి— (ఆత్మగతము) అభిమన్యున కీయరా యేమి ! (తలవంచుకొనుచున్నది.)

రేవ— సకలసుగుణ విలసితుఁడగు నభిమన్యుఁడుండఁగా— (అర్ధోక్తియందు)

బల— అభిమన్యుఁడు ధనహీనుఁడై మన యిల్లు సేరియున్నాఁడు. తండ్రులన్నో యడవులపాలై యుండిరి. మున్నిచ్చిన సుభద్ర పొందుచుండు సౌఖ్యము మనము కన్నులారఁ జూచుచున్నారము. ఇఁక మనశశిరేఖ నిచ్చిన నత్తగారి కన్న నెక్కువ బావుకొనునా.

రేవ— మీ చెల్లెలికుమారుఁడు తనుక చెప్పవలసినమాట చెప్పితిని, అటువైన నీ చిత్తము.

శశి— నాన్నగారూ ! నే నాడుకొనఁబోయెద. చెలికత్తెలు నిరీక్షించుచుందురు.

బల— (ముద్దుబెట్టుకొని) అమ్మా ! వెళ్ళి యాడుకొమ్ము (శశిరేఖ నిష్క్రమించుచున్నది.) రేవతీ ! ఎంతవెదకిన నింతకంటె దగు వరుఁడు కానరాఁడు. సుయోధనుఁడర్థబలము నంగబలమును గలవాఁడు. మనకుఁ గడుం గూర్చినవాఁడు. ఇంతకు సుయోధనుని తాత్పర్య మెట్లున్నదో తెలియదుగదా. ఎవ్వరైనఁ దగుపెద్దలు దీనికిం గూర్పరులు గావలె.

దౌవారికుఁడు— (ప్రవేశించి) యదుకులోత్తమా! భీష్మద్రోణాదులు వచ్చియున్నారు.
బల— (నిష్క్రమించి భీష్మద్రోణాదులతోఁ బ్రవేశించి) ఈపీఠము నలంకరింపుఁడు.
(ముగ్గురు నుపవిష్టులగుచున్నారు.)
రేవ— (లేచి భీష్మద్రోణులకు నమస్కరించుచున్నది)
బల—
చ. కుశలమె యాంబికేయునకుఁ గుంతికి నాసుబలాత్మజాతకుం
గుశలమె తత్తనూభవులకున్ ఘటితోత్కటబాంధవాళికిం
గుశలమె పాండుపుత్త్రులు సుఖుల్ ... వా ... నే
కుశలిమె లక్ష్మణుండు బాసకోటికి ... తనే ... 14
ద్రోణు— ఎల్లరు క్షేమముగ నున్నవారలు.
బల— అయ్యా! మీరు కారణములేక వచ్చువారలు కారు. ఎద్దియేని గొప్పకారణం బుండవలయు. కావున మమ్మనుగ్రహించి కారణము సెలవిండు.
భీష్మ— ఆసన్న వివాహ వయస్కయగు బాలికామణి నీకుం గలిగియుండ మమ్ము రాకకు గతము వేఱుగ నడుగవలెనా.
బల— (ఆత్మగతము) వీరెవరి నిమిత్తము వచ్చినటుల? లక్ష్మణుని వివాహమునకై వచ్చియుండవచ్చును ... నాకేదో సందియముగా నున్నది. ఐనను వీరినోటనే వినవలెను.
(ప్రకాశము) అయ్యా! మీరింత సెలవిచ్చినమాట సరిగా గ్రాహ్యము గాలేదు.
ద్రోణా— ఇందు సుబోధముగానిదేమియుండవచ్చును?
చ. కలఁడుగదా సుయోధనుని గారవపుత్త్రుఁడు లక్ష్మణుండు ...
ద్విలసితరూపసంపద నవీన సుహాస్తిని సార్థకంబుగం
దెలివిని ... సుధీజనసన్నుతి ... కాంక్షిగా
... నీవెఱుంగవె ... చెప్పఁగ నేమి ... 15
రేవ— (ఆత్మగతము) ఔరౌరా! ... భీష్మద్రోణాదులవం ... కొండొంట ... మెచ్చింగియు నెట్లు ... వచ్చిరి?
భీష్మ— బలభద్రా! వినుము.

తరిబ్బాహిత వృత్తము.
(శ్రీరాగము - ఏకతాళము.)

కా. వేళను నిన్ను ...
గోరికొని యిటు ... తలపునను ...
శ్రీరమ నిటుబంచె ... చేయుమనుచును జెప్పఁగా
వేర నుడువఁగ నేమికలదిక వింతగను ... యాతఁడున్. 16
ద్రోణు— ఉ॥ ఈడుగయూఁగ నవాంకుర ... యిరువురు ... సమ్ముదమునుండు వీరికిన్
జోడనరూపమై మిగులఁ జోద్యము మించును సంపదున్నతుల్

పోడిమి యెఱుఁగుడు సరిపోల్పఁగ లక్ష్మణబాలకుండు పూ
బోఁడియుఁ గూడఁ దావియును బూవును గూడిన పోల్కెనుండదే.

బల — అయ్యా! మీరును ధృతరాష్ట్రమహారాజుగారును పెద్దలుగదా. మీ రేనర్హ కృత్యము నాలోచింతురే. మీరు నిశ్చయించిన దానిని గాదనునంతటి సాహసికులుగలరా?

భీష్మ — నీవు పరిజ్ఞాతవు. సంబంధము క్రొత్తది కాదు. లోటుపాటులు గాన్పించవు. కావున నిదివఱకే నిశ్చయించియుండుము. మే మిందు నిమిత్తమాత్రము.

బల — దుర్యోధనుని భారమును మా భారమును మీయందే యుండ మే మిందు స్వతంత్రులము గాము.

భీష్మ — రేవతీ! వివాహసంబంధకృత్యమునందుఁ దండ్రికివలెఁ దల్లికిని యుక్తాయుక్త విచారణ కలిగియుండవలె. నీ కిది సమ్మతమే కదా.

రేవ — పత్నికిఁ బత్యాజ్ఞ యనుల్లంఘనీయముగదా. అంతపై మీరు పెద్దలు. మీరు నిశ్చయించిన దానిని నేను గాదనునంతటి దాననా. నన్నడుగనేల. మా మఱఁది గారితోఁ గూడ నీసంగతిఁ జెప్పి వెళ్ళఁగోరెద.

భీష్మ — (జనాంతికము) ఆచార్యవర్యా! రేవతీసతివచనములు పూర్ణాంగీకారసూచకములు గాకున్నవి యేలొకో.

ద్రోణు — (జనాంతికము) ఒకవేళ నీశశిరేఖ నభిమన్యున కీవలెనని యీమె కభిప్రాయమున్నదేమో! అతఁడుఁ దగువాఁడుగదా. ఇవి మనము మునుపనుకొనిన మాటలే కావా, దుర్యోధన పక్షపాతము హలధరు నిట్లు ప్రేరేపించుచున్నది.

భీష్మ — అమ్మా రేవతీ! కృష్ణునితోఁ జెప్పియేపోదుము.

బల — అయ్యా! ఆసన్నమగు కార్యమునకు విలంబించనేల? "శుభస్య శీఘ్ర"మ్మని తమవంటి పెద్దలు చెప్పుదురు. కావున సుముహూర్త నిశ్చయముచేయుఁడు.

ద్రోణు — (చక్కఁగా విచారించి) ఎల్లుండి వధూవరులకుఁ జంద్రతారాబలయుక్తమయిన ముహూర్తముగలదు. (స్వగతము) ఇందొక దోషము మాత్రము గలదు, వివాహ మెట్లగునో తెలియదు.

బల — అట్లయిన దుర్యోధనాదులం దోడ్కొని వివాహమునకు విజయంచేయుఁడు.

ద్రో — తథాస్తు. సుముహూర్తము వ్యవధిచాలదు. పోయివచ్చెదము.

బల — చిత్తమట్లనేచేయుఁడు (భీష్మద్రోణులు పరిక్రమించుచున్నారు.)

భీష్మ — ఆచార్యవర్యా! ఇంతయు నిశ్చయించితిమిగాని కార్యము నెరవేరునని తోఁచకున్నయది. అంతరంగము తృప్తిని బొందలేదు.

ద్రో — నాకును నట్లె తోఁచుచున్నది. ఇంతకును భావికాల కార్యము దుర్బోధము గదా. కృష్ణునియభిప్రాయ మెట్లున్నదో. అతఁడు పాండవపక్షపాతిగదా.

భీ — బలభద్రుఁడు కృష్ణుని యాలోచనమునకు మరలువాఁడు కాఁడు. ఐనను కృష్ణునితో

సంభాషింతుముగదా.   (నిష్క్రమించిరి.)

బల—

సీ. కలుగంగదా నేఁడు ఘనరాజ్యరమ నొప్పు నట్టిదుర్యోధను చుట్టరికము
చేకూరెంగద నేఁడు శీతాంశువక్త్రకు ననురూపవరునిఁ గూర్చిన ముదంబు
సిద్ధించెంగద నేఁడు చిరకాంక్షణీయమౌ కురుకులసంబంధగరిమ మనకుఁ
బ్రాపించెంగద నేఁడు పటువైభవంబునఁ బెండిలి యొనరించు వేడుకయును
గీ. తలపనట్టి తలంపు నేఁడలవడెంగద। దయ్య మెప్పటి కెయ్యది దలఁచు నొక్కొ
యిప్పటికి నిట్టి సంతోష మెనయఁబలసె। సర్వకృత్యము భాగ్యవశమ్ము గాదె. 18

రేవ—ఆర్యపుత్రా! నేను దమకు విన్నవించఁగలదానను గాను. కాని యొక మనవి చేసెద.

గీ. ఎల్లవిధములఁ దగిన మేనల్లుఁ డింత। నిలిచె నభిమన్యుఁ డతనిపైఁ దలఁపుదగిలి
యున్నగతిదోఁచుచుండెను గన్నె మదియు। నిట్టిపని నన్యథా సేయ నేటితలఁపు.

చంద్ర— తల్లిదండ్రులు కన్యకలయెడల స్వతంత్రులైనను వివేకులును భావిఫలభాక్కులునగు కన్యకల యభిమతము గూడ ముఖ్యము. అదియునుంగాక మన శశిరేఖ యింతకుమున్న రాచకొమరుల నే నుడివినప్పుడు తక్కిన వారల నుజ్జగించి యభిమన్యుపేరు విన్నంతనే వికసన్ముఖాంభోజ యయ్యె.

బల— స్త్రీలు సరియైన యాలోచన సేయువారు కారు. క్షుధాతురుండగు సాంధుఁడు ముసిఁడిపండ్లంజూచి రుచ్యములని తినఁబోవురీతి గార్హ్యాసక్తుండ నగు నేను వెలుపలకుం దేనెలొలుకు నీమాటలకై భ్రమజెందుదునే. ఏనాఁడు స్త్రీలు దీర్ఘాలోచనములు చేసి లోకము నుద్ధరించిరి. జ్ఞాన విజ్ఞాన ఘనధనులగు ఋషిశ్రేష్ఠులు నీపాటి తెలివి లేకయే కాఁబోలు స్త్రీలకు స్వాతంత్ర్యము లేదనిరి. శశిరేఖ కన్నె. కన్యలకు సుతరాము స్వాతంత్ర్యము లేదు. స్త్రీలకుఁ బురుషుల కంటె శీఘ్రముగ యౌవనము వచ్చుచుండుటచేత యౌవనము వచ్చుటకే తగినవరుని నిశ్చయించియుంచవలసిన భారము తండ్రియందుంచఁబడెను. అందుచేత స్త్రీలయౌవన ప్రాదుర్భవజనితాభిలాష మనేకపురుషాన్వేషణమందు వినియోగింపఁ బడక నిర్ణీత పురుషునియందే లగ్నమగును. దానివలన దాంపత్య మనుకూలించును. మీరాఁడువాండ్రు; శశిరేఖ చిన్నపిల్ల. మీకుఁ గార్యాకార్యవిభేదము తెలియదు. పాప దరిద్రుఁడై మనపంచఁజేరిన వానికిఁ జూచుచుఁ గన్నె నెట్లీయఁదగుదును.

రేవ— ఇవి యన్నియు నిట్లుండ, ఆఁడుపడుచు సుభద్ర. ఆమె ఖేదపడిన మనకు శ్రేయము కాదని నాతలంపు. మఱిదిగారు గూడ నిదివఱకె వీరిరువురకి దాంపత్య మనుకూలమని సూచించిరి. లక్ష్మణుఁడు తక్కువారలకంటె నెక్కుడైనను నభిమన్యునితోఁ దులదూఁగువాఁడు కాఁడు. అటుపై మీచిత్తము.

బల— నేనుమాత్రము పిల్లసౌఖ్యము గోరువాఁడనుగానా మీ కీవెఱ్ఱియేమి ?


చ. ఎనయొకయింతగానక యహీనమహావిభవంబు లాసుయో
ధనునికిఁ గోడలైన మన తౌనురసాక్షియు నా సహస్రలో
చనుసతివోలెఁ గాంచుటకు సందియమించుకయేనిఁ గల్గునే
పనివడి నీవు నాయెదుటఁ బల్కఁగ నేటికి నిన్ని పల్కులన్.

రేవ — ఐనను — (అర్ధోక్తియందు)

బల — నీవు మఱిమఱి నాయెదుట నీవిషయమై యెద్దియుఁ జెప్పఁబోకుము. వివాహ ప్రయత్నముఁ జేయుటయే నిశ్చయము. పదపద.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

ప్రథమాంకము.



శ్రీ

మార్కండేయస్వామినే నమః.

శశిరేఖానాటకము.



ద్వితీయాంకము.

[కృష్ణుఁడు, రుక్మిణి ప్రవేశించుచున్నారు.]

కృ—రుక్మిణీ! వింటివిగదా, భీష్మద్రోణులు చెప్పివెళ్ళినమాటలు. మా యన్నగారి కెప్పుడును సుయోధనునియందే పక్షము. ఏపక్షమైనను గార్య మిట్లు చెడగొట్టు కొందురా!

ఆ. నవశిరీషమునకు సవతిగు శశిరేఖ । లక్ష్మణునకు నీ దలంచు టెల్ల
నరయఁ గాకిముట్టియకు దొండపంటినిఁ । గట్టినట్లు గాదె కంజనేత్ర.

రుక్మి—మీరు చెప్పినమాటలు సరియే కాని సుయోధనుని పక్షమునఁ బిల్ల నడుగవచ్చిన భీష్మద్రోణులయొద్ద నీ సంబంధము తగదని యన్నివిధముల నొక్కి చెప్ప వచ్చునా?

కృ—భీష్మద్రోణులకైనను మేనల్లుఁ డభిమన్యుఁ డుండెనని తెలియక వచ్చుట గాదు. మేనల్లునకుఁ గన్యనిచ్చుట న్యాయమని తెలియక గాదు. దుర్యోధనుని బలాత్కారముచే నతని పక్షమునున్న హేతువుచే బట్టి తప్పదుగదా యని యర్ధాంగీకారముగా వచ్చియడిగిరి. అంతమాత్రముననే మాయన్నగారు పిల్ల దాని నిచ్చెదనని యొప్పుకొనిరి.

రుక్మి—ఉ. తద్దయుఁ గన్యకార్థ్యులయి తల్లియుఁదండ్రియు నుండ మీరు
పెద్దలయొద్ద గిట్టనికి పెక్కులుమాటలు బల్కనేల మీ
యొద్దకు వచ్చి వారడిగిరో యల రేవతిబావగారు బల్
బద్దులు వెంతు రింతటికిఁ బొల్పదు లేకద మీరు నేఁటికిన్. 2

మీకుమాత్రమే మేనల్లుఁడా? బావగారికి మట్టుకు మేనల్లుఁడు కాఁడా.

కృ—చెడ్డపని జరుగుచున్నప్పు డొకరు పిలువవలెనా! శశిరేఖనిమిత్తమై నేను మాత్రము శ్రేయస్సుకోరవలసిన వాఁడఁగానా.

రుక్మి—మీకిదివఱకె పాండవపక్షపాతులను పేరువచ్చినది. మీ రభిమన్యునికిఁ గన్య నిమ్మనుట కార్యౌచిత్యమును దెలుపుడి చేయదు. మీపక్షపాతమునే తెలుపుడి చేయును.

మత్తకోకిల.

దైవయోగము నేరికైనను దప్పఁ జేయఁగ శక్యమే
యేవిధంబున నెంచినన్మన యిచ్ఛ చొప్పున వచ్చునే
భావికార్యవిధానము ల్వడబాటుఁ జెంద వొకప్పుడుం
గావున న్మనమింత చింతిల గార్యమేమి వధూమణీ. 3

రుక్మి— అయినను మీరును మీరునుండ నీకష్టనిష్ఠురములకు నేనుబాల్పడనేల. సుభద్ర యాయన చెంగట నేమి చెప్పియున్నదో మీ చెంత నేమి చెప్పనున్నదో యేమి జరుగనున్నదో అన్నియుఁ దటస్థభావముగాఁ జూచుచుండెద.

(సుభద్ర కన్నీరు [illegible] ప్రవేశించుచున్నది. రుక్మిణి లేచుచున్నది)

సుభ— (సమీపించి కృష్ణునితో) చూచితివా చిన్నన్నయ్యా! పెద్దన్నయ్య చేసిన యాక్రమము! చిన్నతనమునుండియు నింటంబెఱిగిన మేనల్లుఁడుండ దన కూఁతు శశిరేఖ లక్ష్మణునకిచ్చెదనని భీష్మద్రోణులతోఁ జెప్పిపంపినాఁడు. ఇంత వయస్సు గడపిన భీష్మద్రోణులకైనను వివేకము లేకపోయెనా?

సీ. అన్నతో వియ్యంబు నందుదునంచును ముచ్చటలంబడి మురియుచుంటి
శశిరేఖ యభిమన్యు జాన యౌటంచును బలువురి చెంగటఁ బలుకుచుంటి
వియ్యంపునడపులు వేయివిధంబుల వదినలచెంగటఁ బరపుచుంటి
నవబోడి యభిమన్యునకు నీడటంచును బలుమఱుఁ గూఁకటు ల్గొలుచుచుంటి

గీ. అకట యిన్నియు వృథయయ్యెఁ బ్రాణనాథుఁ । డడవిబట్టి చరించిన యట్టివిధియుఁ
గలిగె నాసుతునకుఁ బెండ్లిగాక యున్నె । మేనటికమన్న ముచ్చటమించెఁగాని.

రుక్మి— సుభద్రా! దుఃఖించకమ్మా మీచిన్నన్నయ్యగారింతవఱకు కాసంగతినే చెప్పుచున్నారు. ఇది తగదని భీష్మద్రోణులతో నెన్నియో నిష్ఠురోక్తులాడినారు. మీచిన్నన్నయ్యగారేమిచేయుదురు. శశిరేఖ బావగారి కుమార్తెగదా. బావగారితోఁ జెప్పుము.

సుభ— మీ బావగారిదగ్గఱ జరిగిన సౌభాగ్యము వినుము. నేను వెళ్ళి అన్నయ్యా యిది ధర్మమా. నన్ను గాపాడినట్లె యభిమన్యునిఁ బెంచి పెద్దవానింజేసి విద్యాబుద్ధులు జెప్పించితివి. శశిరేఖ యభిమన్యుని భార్య యని యెన్నెన్ని మాయలో నీనోట నంటివిగదా. మేనల్లుఁడుండఁగా నొరుల కీయవచ్చునాయని యడుగ నతఁడు,

ఉ. ఇంచుకలేక భర్త నని కేఁగఁగఁబుత్త్రునితోడఁగూడి మా
పంచనుఁజేరి యుంటి విఁకఁ బాలికనిచ్చిన నిన్నుఁబోలుచుం
గంచములోనికి న్మెతుకుఁ గానక పల్కడగండ్ల బొందుఁగా
కెంచగ మీదుభాగ్యముల నెల్లను జుఱ్ఱెనె రెండుచేతులన్. అని పల్కె. 5

కృ—

ఉ. చింతిలకమ్మ దుఃఖమునఁ జేడ్పడకమ్మ యెలుంగురాల్పడక్
వంతలఁ గుందకమ్మ చెలునా! నయనంబుల నశ్రుబిందువుల్
దొంతర సేయకమ్మ పటుదుర్భరతాపముఁ బొందకమ్మ నీ
వింతగ గ్రుందనీ సుతున కెమ్మెయిఁ బెండిలి గాకయుండునే. 6

సుభ—అన్నయ్యా! ఏనాఁగంటకుఁ దగిన బొంత దొరకకయు పోదు. నాకుమారునికిఁ బెండిలి కాకయుపోదు. కాని యీపలుకులు పాండవులు వినిన నేమందురు. పురుషులకుఁ బౌరుషముగాని ద్రవ్యమా కావలసినది? బాంధవ్యమయిన బాటింపవలదా.

రుక్మి—సుభద్రా! మాయక్కగారేమన్నది?

సుభ—వదినా! ఈమాటలతో నేమిపనియున్నది. పెద్దవదినెయందు లోపమున్నదని చెప్పిన నాకెంతిపాపము. ఆవిడశక్తివంచనలేక చెప్పవలసిన దంతయుఁ జెప్పినది చూడుము చిత్రము! తోఁబుట్టినవాఁడు వ్యతిరేక ప్రవర్తనుఁడయి యుండ వదినగారు హితముకు చెలుపుచుండె.

కృ—నీవు చెప్పిన పిమ్మటఁగూడ నన్నయ్యకు మనస్సు కరుగకుండుట మిక్కిలి చిత్రముగ నేయున్నది. నేనొకనేళఁ జెప్పినను వినునటులోఁచదు.

రుక్మి—ఆర్యపుత్రా! మనశశిరేఖకు నభిమన్యునియం దనురాగము హెచ్చుగానున్నది.

కృ—నీకెటుల తెలిసినది?

రుక్మి—

గీ. మోముదమ్మిని జిఱునవ్వు మొలకలెత్తఁ । జూచియును జూడ దభిమన్యు సుద్దులొక్క-
కొన్ని పల్కియుఁ బల్కదు కొంకుదాల్చియు । నగుచు లజ్జించి లజ్జింప వెగటుపడును

అదియుఁగాక భీష్మద్రోణులు వచ్చినపుడని మొదలు మొగము ప్రఫుల్లితమ్ఁ జెలులతో నయిన దిన్నగా మాటలాడకున్నది. అయ్యగారో! బావగారు శశిరేఖయభిప్రాయముగూడ నమ్మకశేసిరిగదా. మొత్తమునీ నమ్మువిడ్డ బెండ్లి వగుచున్నదనఁ జూచువారెంత ముచ్చటపొందుదురో.

సుభ—వదినా! ఇదియేకదా నాకోరిక తీర్చవారికంటె నాయన్నలకు నాయందుఁ బ్రేమ మిక్కిలి కలదని యనుకొంటిని, తుదకిట్లువుటఁ గలలోనయిన నెఱుంగనయితి.

కృ—అమ్మాయీ సుభద్రా! ఇంత గంద్రగోళముగనున్న యీపెండ్లి జరుగునని తోఁచదు, దైవమేమిచేయనున్నదో తెలియదు. ఇంకొకమాటఁ జెప్పెదను. శశిరేఖ బంగారుకత్తియే నీవింత వలవలాడనేల నిజముగా

గీ. చెలియాలా! లక్ష్మణుండె యాచిన్నికన్నెఁ । బెండ్లియాడిన నాపడు బెట్టుకొనకు
మూడుగడియలలో నీదు పుత్రునికును । దానితలమీఁదియుండెడి బాసిఁ బెట్టు.

సుభ—అన్నయ్యా! నీవు నాయం దట్టియభిమానము నేఁడే కాదు. నాజననమునుండి యుంగలదు. నీయట్టిసమర్థుడగు నన్న నాకుండఁగ నభిమన్యునకు వివాహము కాదను భయము నాకేల. అగర్భశ్రీమంతులగు మా పెద్దన్నయ్యగారికి నేను 'గర్భదరిద్రురాలనైతిని.

కృష్ణ—(ఆలోచించి) ఒకవేళ నేనన్నయ్యగారితో గుణదోషములు వక్కాణించి సంబంధముఁ ద్రిప్పజూచితినేని ఆయన భీష్మద్రోణుల యెదుట. సంబంధ నిశ్చయముఁజేసి సుముహూర్తము సైతము ద్రువపఱిచి యెట్లుత్రిప్పవచ్చునని తప్పుకొను మాటపలుకుదురు.

సుభ—అన్నయ్యా! అట్లయిన మీపంచకుం గూటికిఁ జేరితినని పలుమాఱు మీచేత ననిపించుకొనుటకంటె నెందైన బిచ్చమెత్తుకొని జీవించుట మేలు. నాకింక మీయింట నన్నము దినవలసిన యోగ్యత తప్పెఁగాఁబోలు. చిన్ననాటనుండి శశిరేఖతో నొకకంచమునఁ గుడుచుచు నొకమంచమునఁ బండుచు నత్యనురాగయుక్తుడై యుండు నభిమన్యు కుమారుడిటుపై నెట్లుండునో.

కృష్ణ—అమ్మా! నేను శశిరేఖ నిచ్చుటకు స్వతంత్రుడను గాను గాని నీకును నీకుమారునకును రెండు పట్టెళ్ళయన్నముఁ బెట్టజాలనా? నాయింటనున్న నిన్ను దెప్పి పోటుమాటలాడువారెవరు! ఇంతమాత్రమునకై బిచ్చమెత్తుకోవలెనా. ఇట్లు నీవిడుమలఁబడుచున్న నయ్యపకీర్తి మాది కాదా.

రుక్మి—శశిరేఖ యన్నమైనను ముట్టక పరితపించుచుఁ జెలికత్తెలతో నుద్యానవనమునకుం బోయె. ఎంతముగ్ధయైనం బ్రాయము సంకురించినది గాని కేవల బాలిక కాదుగదా. అభిమన్యుడు నెందేని యేగి కాన్పించకుండె. వారి కన్యోన్యానురాగములు పుట్టియుండ నవి డాపశక్యమే.

కృష్ణ—సుభద్రా ప్రొద్దెక్కినది. భోజనమునకు వేళయైనది. చింతింపక లోనికిం జనుము. నేనును వెడలెద.

మత్తకోకిల.

దైవయోగము నేరికైనను దప్పఁజేయఁగ శక్యమే
యేవిధంబున నెంచిన న్మన యిచ్ఛచొప్పునవచ్చునే
భావికార్య విధానము ల్వెడబాటుఁ జెంద వొకప్పుడుం
గావున న్మన మింత చింతిలఁ గార్యమేమి వధూమణీ.

(అందఱు నిష్క్రమించుచున్నారు)

ద్వితీయాంకము.



శ్రీ

మార్కండేయస్వామినే నమః.

శశిరేఖానాటకము.

తృతీయాంకము.

(శశిరేఖయుఁ జెలికత్తెలు నుద్యానవనమునందుఁ బ్రవేశించుచున్నారు.)

శశి—చెలీ! భ్రమరికా! చూచితే నిచ్చలు సేవించుచున్న దీ యయ్యశోక గుజ్జు లేమావి చిగుళ్ళచే నెఱ్ఱబాఱి నాపైఁ గోపించినదివలెఁ గాన్పించుచున్నది. ఈమల్లెతీగ చక్కని మొగ్గలు దొడిగి యక్కడక్కడఁ బువ్వులతో నింపు నున్నది. దీనిపువ్వులఁ గోసెద. (సమీపించి) అబ్బబ్బా! చెంగటికి వచ్చినవాలుగ సహించ శక్యముగాక యగ్నివలె బరితాపము పుట్టించుచున్న దేమి.

(బెదరుచున్నది.)

భ్రమ—(రెండవదాని నుద్దేశించి) మధుకరికా! శశిరేఖ నేడు ప్రాత్తవతి నవలంబించుచున్నది. తాను నీరువోసి పెంచిన మొక్కలకై యింత వెగటు పొందుచున్న దేమే.

మధు—ఇవియన్నియు వయస్సు తెచ్చిపెట్టుచున్న మార్పులు.

శశి—ఇదె సంపఁగిపువ్వు; దీని నీవు గోసిపెట్టుదునా (సమీపించి బెదరును)

తోడిరాగము - అటతాళము.

తరల. చెలిమికత్తె యటంచు నేఁడొకఁ జేర వచ్చితి మెల్లనం
తెలియ నీగతి యోటుసంపఁగి తీవపయ్యెర తావనన్
మలఁగి కంఠముఁ జుట్టి బిగ్గర మాటికి న్వదలించినం
దొలఁగ కేచుచు నుండె దీనికి దోసమేమి యొనర్చితిన్.

భ్రమ—చెలీ! శశిరేఖా! సంపఁగి యేమిచేసినది. నీ వహోయవస్థ మాత్ర యిట్టియన్నియు మాటినట్లు తోఁచుచున్నది.

మధు—శశిరేఖా! పోనిమ్ము. కేళాకూళి దగ్గఱ నున్న పొగడచెట్టు నీడనుండి తాళుదము.

(చేయూఁతయిచ్చి నడిపించుచున్నారు.)

భ్రమ— వసంత తిలక.

ఈవంక లేఁబొగడ యింపగు పొమ్మకెలన్
వేవేలు పూలు పృథివింబడఁ జిమ్ముచుండెన్
నీవింతసేపిచట నిల్వుము శ్రాంతివాయం
బైవీచుచుండె నిట బాలసమీరణంబుల్.

చెలీ! ఇటఁ గూర్చుండుము.

శశి—అట్లే. (కూర్చుండి పూవులు పైఁ గురియుట నభినయించి) అబ్బబ్బా! ఇది యేమి. అగ్నికణవర్షము గురియుచున్నయది. చెలులారా! మీ కేమపకారము జేసితిని! ఇచ్చటికి దీసికొని వచ్చితి రేమి! ఈవర్షము మీపైని సోకలేదా! మీ రెట్లోర్చుకొంటిరి. దీని కెద్దియేని ప్రతిక్రియ నేర్చితిరా!

మధు—(జనాంతికము) భ్రమరికా! శశిరేఖకు విరహతాప మెక్కుడగుచున్నది. అభిమన్యుఁడింత తాపముఁ బెట్టి చెంగటికైనను రాఁడాయెను. ఏమిచేయవచ్చును.

(అభిమన్యుఁడు చెలికానితోఁ బ్రవేశించుచున్నాఁడు.)

అభి—ఇచ్చట స్త్రీలవాక్యములవలె వినవచ్చుచున్నవి. ఎవ్వరేని వనవిహారమునకు వచ్చియుందురు. కావున నీ పువ్వుటోఁటమున నుండిచూతము.

మందా—మిత్రమా! ఇదివఱకె కడుదవ్వుఁ ద్రిప్పితివి. ఇప్పుడైన సుఖముగాఁ జల్లని గాలిదగులుచోటఁ గూర్చుండుదమన్న డొంకలోనికి డొంకలలోనికి లాగుచున్నావు. నేనచ్చటికి రాఁజాలను. నీకేమో లోపల దిగులుపుట్టినది. నీదిగులు నీవు కానలేక తన నాభింగలుగు పరిమళముం గానలేని కస్తూరి మృగమువలె గానం బరిభ్రమించుచుంటివి. నాకు రాక తప్పునా పద (పొదరింటఁ బ్రవేశించుచున్నారు)

అభి—ఆహా! ఎవ్వరో యనుకొంటిని. నాప్రియ శశిరేఖయే.

ఉ. పయ్యెదచెంగు వెన్నెలపై నొకయించుక జీరు కాడఁగా
నెయ్యపుబోటు లిర్వురటు నిద్దపుతీవలఁ జూపు చుండఁగా
నొయ్యనఁ గొప్పువీడ నొకయొప్పకు మాటికిఁ జేతదిద్దుచుం
దొయ్యలిచిత్తమెల్ల మరుతూఁపయి డెందము దాకిగొబ్బునన్.

మందా—మిత్రమా! నీకొక్క మరుతూపు దగిలినదిగాని నాకొడలెల్ల ముండ్లుగీరు కొనిపోయి సలుపెత్తుచున్నది.

అభి నీవు గంద్రగోళపెట్టక గమంతిసేపు మాటలాడక యుండుము. శ్రోత్రపేయమగు వారి పలుకులు విందము.

మందా—అట్లే.

శశి—చెలియలారా! ఈతుమ్మెదలు చెవులు దిమ్ముగ్రమ్మ రొదలుసేయుచు నన్నావస పెట్టుచున్నవి. ఈవకుళవృక్షముకడ నిలుచుట బాధాకరముగానున్నది. కొంచె మవతలికైనఁ బోవుదముగంతు [పరిక్రమించుచు] అబ్బా! యీతుమ్మెద నన్ను వెంటాడించి యిచ్చటికిఁగూడ వచ్చుచున్నది.

భ్రమ—నీమేని వాసనకై మరిగిన తేటి నిన్ను గని పెట్టియేయుండును.

అభి—(స్వగతము) ఈభ్రమరిక నన్ను జూచినదా యేమి!

(ప్రకాశము) అన్నన్నా! ఆచంచరీకము చంచలాక్షిని మిగుల నేచుచున్నది.

మందా—ఆఁ యాచంచలాక్షి నేచలేదుగాని నిన్నేచుచున్నది. ఏమి యింతటి యధైర్యము! నాబోటి మహాశౌర్యుఁడుండ నీకింతటి బేలతనంబేల.

అభి—ఎన్నఁడు జెప్పవైతివి. నీవు మహాశౌర్యుఁడవా!

మందా—శౌర్యమున కేమికొదువ. మున్నొకసారి నేను నలుగురు శూరుల కాళ్ళునరికితిని

అభి— కాళ్ళునరుకుటయా శౌర్యము! తలలు నరుకవలెఁగాని.

మందా—తల లదివఱ కెవరో నరికిరి. పిమ్మట కాళ్ళునరికితిని.

అభి—మంచిపని చేసితివి

మందా—ఈమాటయే మానాయనమ్మ యొకసారి యనునప్పటికి నాకు కోపమువచ్చి యొక్కడికో పారిపోతి.

అభి— అయ్యో! ఇప్పుడు గూడ నాపైకోపించి పారిపోగలవా యేమి?

మందా—నీవు ముసలమ్మవా?

అభి—మహాశూరుఁడవు. మూల నున్న ముసలమ్మమీఁదనా నీకోపము.

మందా— నాకు కోపము వచ్చినప్పుడొడలు తెలియదు ఒకసారి నాకు నూతి యొద్దున నున్న బట్టలనుదుకు రాతిబండపైఁ గోపమువచ్చి చేతులతో తెగబాదితిని. అప్పుడే యీమణికట్టు విరిగినది. తర్వాత మాముసలమ్మజూచి నవ్వునప్పటికి నాకు కోపము వచ్చి యెచ్చటికో పారిపోతిని.

అభి— అది ఇదివఱకు విన్నమాటే.

మందా — అట్లు పారిపోయిన తర్వాత నాకనేకకష్టములు సంభవించినవి. నేనీ యూరుదాటి బెల్లపుకొండకుఁ బోవుచుండఁగా చెట్టుల కనుగొనెనో యొక చీమ కనుఁగొని నేను బెల్ల మపహరింపఁబోవుచుంటినని దురభిప్రాయపడి చీమల దండును తెచ్చెను. దండంతయు వెనుకను, దండ చీమలుముందును కోలాహలముగా బయలుదేరి నామీఁదికి వచ్చెను అప్పుడు నేనేమిచేసితినో యెఱుఁగుదువా?

అభి— ఏమి చేసితివి?

మందా—పాకపు చలిమిడివలె బిఱ్ఱబిగిసి కాలుగాని కన్నుగాని కదుపక తంబమునఁ నిలువఁ బడిపోతిని.

అభి— నీవు పాకపు చలిమిడివలెనున్నచోఁ జీమలు నతిమాత్రమ్ముగాని యీగలు గ్రుచ్చును.

మందా—అవును నేనూహించునట్లే యవి యెక్కడివో గాని కోట్లు, లక్షలు, వేలు, వందలు, పదులు, ఒకట్లు అన్ని వచ్చి నన్నావరించినవి. నేను పైకి గంభీరముగ నున్నను, అయ్యో! తగుదిక్కెక్కడను లేదు యని లోలోన మిక్కిలి గోడ్చితిని. గంగాభవాని నాకుఁ బ్రత్యక్షమైనను కన్నీళ్లు సెలయేళ్ళయిపారినవి. నీళ్ళుపారగానే దండు అవతలికిఁ గొ ఇవతలికిఁ గొంచెము చెదరినది. అప్పుడు నే నాసందునఁబడి వాయువే వేగములతోఁ బరుగెత్తితిని. అదియొక గండముగడచి ప్రజలకుఖములు మో బ్రదికితిని. బ్రతికిమాత్రమేమి లాభము నీతోపాటు బాధపడుటయేగదా.

అభి—వయస్యా! ఏమంటివి?

మందా—ఏమంటినా నామాటవినక శశిరేఖం జూడుమంటిని.

శశి—ఈసు ఈగాలిదుమారే ప్రచ్ఛన్నతలె నాకేగినవును గహించుచున్నది. దీని
నెక్కడో తప్పించుకొనవచ్చును

భ్రమ— కరిరాజవిరాజిత వృత్తము.

(తోడిరాగము - ఆదితాళము.)

అచటకేఁ బోవకు మోయకుమా వియలంటకు మోమణీ తెగుమా
చికిలగా, కు మోచెలియా నినఁ వే దు మోచెలి పైఁగలేచూ
కుచములఁ జిమ్మకు మోము తా యిటు గందకు మోఘణసంవిదితా
ప్రచ్ఛన్న మొదకు మోప్రముదా బడకు మోరతివిభ్రమదా.

శశి—ఏలకో నాకీనస్సు సేదాగ పవిహారముకాఁ జెలగకున్నది.

భ్రమ—ఏమి! ఎంత మస్తచిత్తుల నైనను సమయు పంచమస్వరముతో నన
మెల్లం బ్రతిఘోషింపఁ బాడుచున్న యీ కోకలగానము ఎందను రమ్యము.
ప్రియమైన ప్రల్లవాన్నును వన్నె పరితపించుచున్న నా కీకోకిలస్వరము
మిక్కిలి గుస్సహముగానున్నది. వీరిచేతినా నసహ్యించెదరు? చాలుచాలు.

అభి—మిత్రమా! ప్రియసఖి శశిరేఖ యెంతె నాటినుఁ గోకిలారావము దుస్సహముగనే
యున్నది. ఈపుష్పతాంబూలము మిత్రములు గావుగదా! మున్నొకసారి
[illegible] చక్కగా తెలుగుచు వింటివి. అపలుకుల తత్త్వము సాంతముగఁ
జెప్పుము.

మందా—కొంచెము సేపు పననిమ్ము. అఁ తెలిసినది. (వినుట నభినయించి) నీకుఁ
బక్షిభాషతోఁ జెప్పినం దెలియునుగదా.

అభి—పక్షిభాషఁ దెనుఁగుతోఁ జెప్పి దెలిసకొందుము,

మందా—కో, కో, అనుచున్నది తెలిసినదా?

అభి—ఏమియుఁ దెలియలేదు. ఇటుల చెప్పుట నెవ్వరికైనను? దానియర్థముఁ జెప్పుము

మందా కోకిల యేమనెనా వినుము - ఒక రాయము గాచకొనరుం డొకఁడు కల
డఁట ఆతఁడు కొన్ని కారణముల వలన మేనమామ లయింటఁ బెరుగుచుండెనట.
ఎయసునిమాటినలుగురు పకమే పను కపమాత్రియు దిచ్చ గలిగినదఁట,

అభి—(చప్పట్లుచరచి) ఇది యంతయు నాసంగతియే. ఇఁక ముందేమి చెప్పుచు
న్నదో త్వరగాఁ జెప్పుము (తిరిగి చప్పట్లు గొట్టుచున్నాఁడు)

మందా—చక్కగా మాటలాడుచున్న పికమును నిష్కారణముగఁ బారఁదోలితివి
కదా. ఇంక నేనేమియు మాటలాడఁజాలను. తొందరపడి చెడగొట్టితివి.

ప్రమ—శశిరేఖా! చూచితివా యీయశోకవృక్షమున వ్రేలుచున్న తీగయుయ్యెల
యెంత యింపుగా నున్నదో!

మధు—ఔనౌను శశిరేఖా నీవిప్పుడు కూర్చుండుము. నిన్ను ఒకపాలి యూచెదము.
(ఇద్దరు చేయూతనిచ్చి శశిరేఖ నుయ్యాలపై నెక్కించి యూపుచున్నారు.)

ప్రమ, మధు—(శశిరేఖనూపుచు)

యదుకులకాంభోజి—ఏకతాళము.

ఊయ్యాలయ్యాలయ్యాలో । పువ్వుచేరులగట్టినుయ్యాల ॥
శశిరేఖకన్నియకు నుయ్యాల । శశిభానునకు క్షత్రియుల యుయ్యాల । ఊ॥
అభిమన్యునాడదలికి నుయ్యాలో । శుభకరంబులగు నుయ్యాల ॥ ఊ॥
రేవతీపుత్త్రికకు నుయ్యాలో । భావజాస్త్రమ్ములకు నుయ్యాల॥ ఊ॥
బలభద్రుకూఁతునకు నుయ్యాలో । కలకంఠశశిభాషిణికి నుయ్యాల॥ ఊ॥

శశి—చెలికత్తెలారా! నాతో వేళాకోళము మొదలుపెట్టినారు నాకక్కరలేదు. నేను దిగెదను.

మధు—చెలీ నీకీపాట యిష్టములేదేని వేఱొకపాటఁ బాడెదము. కోపపడెద వేల?

ఝంఝూటి—ఏకతాళము

ఊయ్యాలయ్యాలో బాల, గోల, తూల, మేల ఊయ్యా॥
బొమ్మ కొమ్మనీ కేల, బేల, తాళ, వేల॥ ఊయ్యా॥
జంపాజంపాలో రావె, పూవె, తేవె, కావె॥ ఊయ్యా॥
కాళీ మేలివే కాంత, వింత, పంత, నింత॥ ఊయ్యా॥
సుభద్రకోడలికి నుయ్యాలో సుభద్రకోడలికి నుయ్యాల॥ ఊయ్యా॥

అభి—ఆహా! మిత్రమా! చూచితివా యీ సుందరాంగి.

మ. కురు లల్లాడఁగ బాహు లెత్తి యొనరం గుంచించి చేర్వట్టి గా
గర పాదద్వయ మధ్యమం బిటకి చొక్కంబైన సట్టూప్పు లు
స్ఫురటంచు స్వేదలంగ నయ్యోలలతల్ జూంజూంధ్వనుల్ మింటఁ గ
య్యరచేఁ బయ్యెదచెంగు దూఁగ నొనరెం బ్రేంఖావిహారక్రియన్.

శశి—చాలును లెండు మీపాటలు. నన్ను హేళనజేయుచున్నారా? ఇఁక నాకీ యూఁపుట చాలును. (దిగుచున్నది) (గో) మీరింత యుపాయశాలినులైనచో నా తాపభరముఁ జల్లార్పలేరయితిరిగా! చాలుచాలు.

ప్రమ—మధుకరికా! శశిరేఖతాప మొందుచున్నను [illegible] చీ! అనంగు నెచ్చెలులకడఁగూడ దాసకొనుచున్నది! నేఁడెన్ని విధముల నాడిన పాటలలోఁ బ్రదిప్పినను చింతాక్రాంతవయియుండుటకు కారణమేమి?

శశి—(స్వగతము) వీరెఱుఁగరాయేమి! ఐనను నానోటఁ జెప్పించుటకు కీటుపన్ని (ప్రకాశము) చెలువకడ నేఁజేసిన దాపటికమెద్దియు లేదు.

మధు—సఖీ!

ఉ. మేను కృశత్వమందెఁ గనుమీనుల రాగము హెచ్చెఁ బాండిమం
బూనె ముఖాంబుజంబుఁ దరచైతగ నూర్పులు మారచంద్రకం
దానిలముఖ్యము ల్వేగటు లయ్యెను నీకిఁక దాచదాపనే
మానిని చెప్పవమ్మ వెఱమానిమలంబలె నమ్ముచుంటినే

అభి—ఔనౌను. ఎవరినిమిత్తము శశిరేఖ యిట్లు పరితపించుచున్నదో!

శశి—సఖులారా! ఇంత గ్రుచ్చిగుచ్చి యడిగిన మీకడ దాచుట న్యాయముకాదు చెప్పెద వినుండు. అభి-(తలవంచుకొన్నది)

భ్రమ—అట్లయినఁ దక్కినపేరు నేఁగార్తింజేసెద. మన్మథుఁడు

మధు—వాక్యపూర్తి నేనుజేసెద మనసు కొల్లగొన్నవాఁడు.

భ్రమ—అట్లేగదా చెలీ!

శశి—(తలవంచి బొటనవ్రేలిచే నేలరాయుచున్నది)

భ్రమ, మధు—(శైత్యోపచారములు సేయుచున్నారు)

శశి—సఖులారా! మీరు సేయు నుపచారములు తాపవృద్ధికై చేయుచుంటిరా, శైత్యమునకుఁ జేయుచుంటిరా?

భ్రమ—ఏమమ్మా అట్లంటివి సఖీ! ఇవి శీతల వస్తువులు గాని తాప వస్తువులు గావుగదా.

శశి—మీరు శీతలవస్తువులనియే ప్రయోగించుచుంటిరి అవి తాపము నధికముజేయుచున్నవి.

మధు—ఉష్ణబాధనంతయు వెల్లడిజేయుటతగదు. కొంచెము సహించుము కొమ్మా.

శశి—నెచ్చెలులారా! ఎట్లు సహింతును!

క. చెలులార! ఏమిసేయుదు | తలఁపనయినఁగ మహానబుద్ధి నిలిచెనుకొఅక్కై
నిలిచెనుగా మనస వెల్లెడ | లలన ప్రస్ఫీతిగ నింపఁగానంబడదయ్యెన్. 7

అభి—బహుతరపుణ్యకర్మ పరిపాకమునన్ లభియించ నట్టి యీ
శశిరేఖ నెంతెఁ దాన నను మానక కోరుచు నుంట గాక యి
మ్మహనీయతాపతాపమున మున్గుచు నుండుట యేమి చిత్రమో
యహహా మదీయ భాగ్య మది యంతయు లేనిదిగాఁ దలంచెదన్. 8

మందా—ఆహాహా! మిత్రమా!

ఈ బహుతరపుణ్యకర్మ పరిపాకమునన్ లభియించ నట్టి యీ
మహిళతనంత దాను నిను మానక కోరుచు నుండునట్లె యి
మ్మహిమతుఁ గళంబుఁ జేరుటకు మంటనుగ్రాగి పుటంబు దేలిదా
యహహా వెలుంగు లక్ష్మవులు నంతము లేనివిగా దలంచెదన్. 9

అభి—ఆహా! చలి పరితాపధర్మంబుచే వాడిపోయుండియు దరణికిరణ పరిమ్లానమగు మృణాళికవోలె నెంతయుం జెలువై మనకి నానందము నించుచున్నది.

మ. తొలివల్కు లంచు నొక్క సారి నెడలం ద్రోయంగ వేఱొక్క సా
రొడలుప్పొంగ నొక్క సారి కృశమై యుండంగ వేఱొక్క సా
రొడిఁ గాంచున నొక్క సారి ప్రమదం బొప్పంగ వేఱొక్క సా
రుమ రాజాస్యత దీనిఁ బ్రహ్మ యది నెట్లూహించి నిర్మించెనో. 10

మధు—స్వామీ! ఏమనెదవు?

మందా—ఏమనెదను! శశిరేఖ యను వలలోఁబడితివనెదను. నీపాటవము చెడినది యనెదను. నాడు వృద్ధులగు భృత్యులఁజూచిన నోరూరునట్లు నీ కీచెలిం

జూచిన పిదప మూర్ఛిల్లుచున్నది. ఇకపై నాతో ననుకూలముగ సంభాషణమైన చేయుదువని తోఁచదు.

శశి—

గీ. అకట! పిచ్చుకపైని బ్రహ్మాస్త్ర మేసె। నను తెలియంగున మదన! నీకలవడితి నె
దుఃఖనాటకి మాడింపఁ దొడఁగ నేల। సౌఖ్యనాటకమాడింపఁ జనదె నన్ను. 11

చెలులారా! ఎట్టులైన నొక్కసారి యభిమన్యుఁ గంటఁ జూపుఁడు.

(మూర్ఛిల్లుచున్నది.)

మందా—(కనులు బిగించుచున్నాఁడు)

అభి—ఏమి యిట్లు పరికంపనము సేయుచున్నావు!

మందా—పిపీలికా సంగరాన మున నిట్టుండి కట్టు గట్టి బయలుదేరి పోవుచు, ఆకలి బడలికచే సొమ్మసిల్లి యొకదారిని లోఁబడి నిద్రఁబోతిని.

అభి—పాపము మిక్కిలి కష్టపడితివి.

మందా—ఈ కష్టమేమి లెక్క. ఇంక ముందు పడిన కష్టము వినుము. నిద్రబోవుచుండఁగా నెందువలననో నేను చచ్చిపోయినట్లును మావాండ్రందరును నేడ్చుచున్నట్లు, వాండ్ర యేడ్పులు చూచునప్పటికి నాకను ప్రేగులు పెటులు పెఱికినట్లాయి తెలివికొచ్చినది అదేయేడ్పుడ మారంభించితిని. అయ్యో! చచ్చిపోలేదు గదా యని తలంచినను నేడ్పువచ్చె నెల్ల నాకెంతో యేడ్పువచ్చినది. నాయేడ్పువిని నక్కలు దగ్గరకువచ్చి, కూయుచుండెను. ఇంక నక్కలను జూచి నాప్రాణములు పైపైని నెగిరిపోయినవి. అప్పుడు బాగా ఆలోచించి మనుజుఁడు చచ్చిపోవుచుండ నక్కలు రావు కాఁబట్టి నేను చచ్చిపోవడమే నిశ్చయమనుకొంటిని. నిశ్చయముగఁ జేసికొనిన పిదపఁ జూచితిని గదా, ఒక్కప్రాణమైనను లేదు. కాని జ్ఞాపకము వచ్చినప్పుడెల్ల ఆఁకలిమాత్రము వేయుచుండెను. ఆకలి బాధ కోర్వలేక కడుపు బిగించియున్నాఁడు.

అభి—వయస్యా! నీ పలుకులయందు సుకరము నర్థము గాకున్నది.

శశి—(మూర్ఛనుండి లేచి) చెలులారా! నాకేమియుఁ దోఁచకున్నది.

సీ. మలయమారుతము నామెయిదలికిఁ బడసాటి గాల్పుచుండెనో నెచ్చెలులార!
చిలుకలపలుకులు చెవులకు ములుకులై కలఁగించుచుండెనో చెలియలార!
వెన్నెల నామేని వేసవియైనట్లు గాచుచుండెనో తరుణులార!
చందనాది సుగంధ వస్తువులన్ని విషంపుపూఁతలాయెనో సామంతులార!

గీ. చిగురుటాకులు మదనుచేతనున్న బాకులై తోఁచుచుండెనో పడఁతులార!
ముత్తెముల హారములు నాదు మెత్తుకురి। త్రాచులై యేచుచుండెనో సఖులార!

అభి—మిత్రమా! నాకును నేమియుఁ దోఁచకున్నది.

గీ. జలము వెడలించిబోయి సరస్యమును బైట వైచుక్రియ నావిరహంబును వారిజాక్షిఁ
దకటకట! తావు వెడలింప నచిసాలని యంతికంతకు గిలగిల లాడుచుండె. 12

మధు—ఏమి ! అంతకంతకుఁ జెలికి విరాళి యగ్గలమగుచున్నది.

శశి—చెలియలారా ! అభిమన్యుని వశమై నా మనస్సు పోఁగా నింకఁ దెలివితో నెట్లు సంచరింతును.

అభి—అచ్చుగ్రుద్దినట్లుగా నా తలంపులు నా చేష్టలు నా మాటలు నిక్కాంతయందుఁ గాన్పించుచున్నవి. ఆహా ! అనురాగలత యెంతత్వరితముగా నెదుగుచున్నది. గడియగడియకుఁ గొనసాగుచుఁ గాలఁ దగుల్కొని మనఃఫలకము నంతయుఁ గ్రిమ్మి పరిధివలె నన్నావరించి నన్నించుక కాలికిఁ గదలనీయకున్నది. నన్ను దహించు విరహానల మీతీవ్రపుగ్రహణంబోలెఁ [illegible] ప్రతిక్షణ వృద్ధి చేయుచున్నయది.

సుంద—ఆహా ! నాకును భోజనసంకలి ప్రీతి నానాటఁ జెలుఁగుచుఁ గంఠమునఁ దగుల్కొని యేపనియుఁ దోఁచనీయక ప్రతిక్షణమందును దిగలాగుచున్నది. నాకుఁ గలిగెడి యాఁకటిబాధ దానిని ప్రతిక్షణ వృద్ధిచేయుచున్నది.

అభి—నా వాక్యములకు ప్రతివాక్యములు సిద్ధముగ నెప్పుడాలోచించియుంచుకొందువు.

సుంద—క్రొత్తగా నాలోచింపనేల ? నీ మనస్సు శశిరేఖపైని నిల్చినను నా మనసు భోజనముపై నిల్చెను.

అభి—ఆహా ! చెలిపలుకులు [illegible] మ్మె.

గీ. ఓ యమునలార ! మిమ్ముల నుజ్జగింపఁ । దలఁతు నేనియు ధర్మంబు దప్పిపోవు
మిమ్ము నొసఁగితి నభిమన్యు సొమ్ముగాఁగ । గాన నతనికె నొప్పించఁ గడఁగవలదె.

ఆహా ! దయలేని నాతండ్రిచేతిలోఁ జిక్కెఁగదా నా ప్రాణములు. అభిమన్యున కిచ్చితినట తప్పా.

అభి—ఏమి యిట్లనుకొనుచున్నది. ఎవ్వరేమని వింతలు పుట్టియుండునా ?

శశి—

ఉ. పన్నగశాయి మామ యభిమన్యుపయిన్ మదినిల్పియుండఁ జేసి నా
చిన్నతనాటినుండి [illegible] తెలుఁగఁ జేసి [illegible]
నన్నొకరింప [illegible] మొనర్చెను [illegible] ప్రాణనాథుఁడౌ
పన్నుగ [illegible] నాగకృత్య [illegible]. 15

భ్రమ— [illegible] తెగువఁ బూనవేమి.

అభి— (ఓడలు జల్లునన) శశిరేఖను మామ యభిమన్యుని కివ్వనికేని, ఈఁ దలంపుఁ గాఁబోలు. ఎవ్వరికీఁ దలఁచెనో ?

శశి—చెలులారా ! స్వప్నమందైనను దలంపని యీ లక్ష్మణుం డెక్కడనుండి నాకు దాపరించెను.

ఆ. నిండియున్న చంద్రమండలంబున నున్నా । మనసు [illegible] కొనుచుఁ గ్రమ్మరితిఁ
గ్రిమ్మలఁ [illegible] నాపదఁ । [illegible] చున్న సంతసంబు. 16

[illegible]— వయస్యా! [illegible] ? ఇంక నేమున్నది. చిన్న నాట [illegible] [illegible] [illegible] తో [illegible] బోలు. రాజకులము [illegible] తెలిపెను.

శశి— అభి [illegible] ! [illegible] ! ఒకసారి [illegible] కదా.

అభి— ఆఁ ఇదె వచ్చుచు

([illegible] లేచుచున్నారు)

భరి [illegible]— ([illegible]) [illegible]

[illegible] విఁటిని.

ఎట్టిని [illegible]

[illegible]— [illegible]

([illegible])

భరి [illegible]— అయ్యా! [illegible] భీష్మ [illegible] కడ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వెరింపలేక [illegible] నున్నది.

[illegible]— హా! (మూర్ఛిల్లుచున్నారు)

చెలులు— ([illegible])

అభి— ([illegible])

సీ. జననంబు మొదలుగ [illegible] నాటి నేస్తి
యురుప్రదీదో [illegible] నాటి నేస్తి
యొంటిగా [illegible] నాటి నేస్తి
యేకటంబింగా [illegible] నాటి నేస్తి

గీ. మఱియు [illegible] నిశ్చయముగఁ
గూళి [illegible] నెదొ.

అహా! [illegible] [illegible]

స్మృతి లేకయున్నా [illegible] [illegible]

సీ॥ శశిశశిరోమణి [illegible] బిలము [illegible] [illegible]
తో [illegible] [illegible]
అల [illegible] [illegible]
వలగిన [illegible] [illegible]

గీ. ఇంత దలంచిన విధి నన [illegible] కల్పించి [illegible] వెట్టుచేసి
యెట్టిలాభము గనెదనొ [illegible] కిటువంటి [illegible] గాక.

మధు—బాలా! [illegible] దైవయోగ [illegible] చిన మీకు [illegible]

అభి— [illegible]

పిలచిన నవ్వుచు [illegible]
[illegible] చూపులు [illegible]
[illegible]! [illegible] సొగసు
[illegible] నేటితో [illegible]

శశి—(దైవము సుద్దేశించి)

సీ. నాజన్మకాల [illegible] నక్షత్రగతి [illegible]
మాతండ్రి [illegible]
పినతండ్రి శౌరి [illegible]
పూర్వజన్మకృతం [illegible] భోజ్యమై [illegible] నిన్ననగ నేల

గీ. [illegible] దూరులు [illegible] దొరగవలసి
యుండ నీవేమి సేయగనోపుదాడ [illegible] నెంతయాత్రివచ్చె.

[illegible]

అభి— [illegible]
శశి— [illegible]
అభి— నళినాక్షి [illegible] బునవ్వును
శశి— ఈరీతి [illegible]
అభి— [illegible]
శశి— [illegible] సుత్రాణ [illegible]
అభి— మనకింత [illegible]
మేన [illegible]
అభి— తరుణి [illegible] యంబుగను
శశి— నీ పుణ్య [illegible]
అభి— ఇరువురి భాగ్య [illegible] చేకూరద గలదె
శశి— ఎట్టివారికైన [illegible] పలవంలెవ [illegible]
అభి— [illegible]
శశి— [illegible] నిలచె నేని [illegible] నిశ్చయము
అభి— [illegible]
శశి— నిన్ను దలంచుచు నిశ్చలవృత్తి [illegible] బహుపుచునుండు.

అభి — కువలయేక్షణా! మించినదానికి వగవనేల. క్షేమమేళ్ళఁ బరిపాలించు దైవము కలఁడుగదా. ఐనను మా పెద్దమామయ్య యేమనెను? నిన్ను దుర్యోధనాత్మజునకు, లక్ష్మణునకు ఇచ్చెదననెనుగా (తలపంకించుచు) వీఁడర్జున సుతుఁ డభిమన్యుఁడని యెఱుఁగఁడు గాఁబోలు.

శా. దిక్కుంభిస్ఫుట కుంభఘట్టన లసద్దీప్తేషు జాలంబులన్
ద్రక్కాల్సేతు సుయోధనాగ్రచర శుంభద్వీరసంఘంబులన్
ముక్కల్వాఱఁగఁ ద్రొక్కుడున్ యదుకులంబుం దత్సహాయౌఘమున్
గ్రుక్కం జేసెద వీఁడు పార్థసుతుఁడంచు న్వీరికిం దెల్పెదన్. 22

ఏమి? ఇట్లనేమనెను? (సాలోచనుఁడై) తమ యింటికిఁ బొట్టకూటికిఁ జేరితి మనేఁగా! ఇట్టి పలుకులు వినిన పిమ్మటంగూడ మాతల్లి వారియింట నేయున్నదిగా! పుట్టినింటిప్రేమ యాఁడువాండ్ర నెంతెంత యవమానము నయినను సహింపఁ జేయును. పార్థపత్ని కిట్లు సహానముండుట యర్హకృత్యమా? ఇదెపోయి మా తల్లింజేకొని యెందేనిఁబోయ్యి యిందులకుఁ దగిన ప్రతిక్రియ నాలోచించెద.

(శశిరేఖ చేయిఁబట్టి యూఁచుచు)

వీరిడావృత్తము. వగనీవ్వడం దగున్బాలా। పగందీతుఁ దగన్వత్తున్. 23

గత్తు.

(జంఝూటిరాగము - ఆటతాళము)

సఖీ! సఖీ! సఖీ! నేపోయి వచ్చెదన్
సుఖంబుగా గృహంబునకుం బొమ్ము వేగమే సఖీ॥
మనంబున న్ననుం దలంచుచుండుమా
వినంగఁ బంపు మెన్నఁడేని నీదు సేమమున్ సఖీ॥ 24

అభి — (నిష్క్రమించుచున్నాఁడు)

మందా — నేనును నీవెంటనే వచ్చెదను. కష్టసుఖముల కక్కఱకువచ్చువాఁడను నేనేగదా! యుద్ధము సేయుట నాకుమాత్రము తెలియదా!

(నిష్క్రమించుచున్నాఁడు)

శశి — చెలులారా! నాతండ్రి నిశ్చితాభిప్రాయముం గనుగొన్నను అభిమన్యుని కోపోద్రేకముం జూచినను నాకు మిక్కిలి భయముగానున్నది. ఏమేమి యెట్లు జరుగునో తోఁచకున్నయది.

భగి — కానున్నది కాకమానదు. వచ్చితడవాయె. ఇఁక నిచ్చట మసలు చుండిన మనకై వెదకుచుందురు. కావున బోదమురండు.

(అందఱు నిష్క్రమించిరి)

తృతీయాంకము.



శ్రీ

మార్కండేయస్వామినే నమః

శశిరేఖానాటకము.

చతుర్థాంకము.

(ఘటోత్కచాశ్రమమునందు అభిమన్యుఁడు తల్లితోఁ బ్రవేశించుచున్నాఁడు)

అభి—అమ్మా! మిక్కిలి యలసితివిగావలయు, ఈ శిలావేదికపై విశ్రమించుము.

సుభ—నాయనా! ఏమి యిట్టి ఘోరారణ్యమునకుం దెచ్చితివి! ఇచ్చట మనుష్య సంచారమైనఁ గానవచ్చుట లేదు.

అభి—నే నుండఁగా నీకేమి భయము. మనయందు గిట్టని బలరాముని యింట నుండుట కంటె నీ ఘోరారణ్యమైన మేలుగ నుండును.

సుభ—నీ కెంతె ధైర్యమున్నను ఘోరనిశాచర సంచారగేహంబగు నీయరణ్య ప్రదేశంబు నాకు బెగడుపుట్టించుచున్నది. చూడుము.

ఉ. కరిమదబృంహితంబులును గాసరభోంకృతులు న్విమత్తకే
సరిపటుగర్జనంబులును జండతరాతత పుండరీక ని
ష్ఠురరవముల్ శ్రుతిద్వయము సోకిన నుల్లము తల్లడిల్లుచున్
వైరవొకయింతలేక కడు వేదురగ్రమ్మిన రీతియయ్యెడిన్. 1

అభి—అమ్మా! వానికై వెరవనేల! ఇటు జూడుము.

చ. నవగిరినిమ్నగా జలకణంబులు మెల్లన మేనికింపుగాఁ
బవనము లిందు మేలి విరిబంతులపోలికఁ జల్లుచుండె నం
దవిరళపుష్పపల్లవ సమంచితవల్లిక లింపుమీఱ నీ
వివిధవనస్థలుల్ మదికి వేడుక నేటికిఁ జేయుచుండెడిన్. 2

(నేపథ్యమునఁ గిలకలధ్వని)

సుభ—నాయనా! యుత్తరదిక్కున నేమో కేకలు వినఁబడుచున్నవి. ఇది రాక్షసుల యాశ్రమము కాదుగదా! అదిగో యేదోయొక భయంకర రూపము గూడ గాన్పించుచున్నది.

ఘటో—(ప్రవేశించి)

శా. ఓరోరీ! యొడలింతగానక మదీయోదగ్ర బాహాగ్ర వి
స్ఫారాసి స్ఫురమాణదీప్తినిచయ చ్ఛన్నస్థలంబైన యీ

సూరార్ణ్యము నీయసుఙ్ బలమునం గొంచేలనుత్తుండవై
. చేరవ్వచ్చితి నీవు నిశ్చయముగా శీవేచ్ఛతే దెంపఁగఙ్. 3

అభి—అమ్మా ! ఈచరియపైఁగూర్చ్యంచుము. వీఁడెవ్వఁడో కారులు పేల్చుచున్నాఁడు వీని సత్తువఁ జూచివచ్చెద

వనమయూర వృత్తము.

హిందూస్తాని భైరవి - ఏకతాళము.)

ఈ వన మునంగల దనేక మృగసంఘమ్ । బీవునొక జంతునగు దేటికిటుపొంగం
గావక మెయిన్వనుదగ్రితవృత్తిఙ్ । బావక సమాస్త్రముల బాణముల గొండున్

కవిరాజవిరాజితము.

ఘటో—ఓవలొక యింతుక యేని యిటుంగక యుక్కిప మొప్పం ప్రేలకురా
అభి—మత్త. ఏటికీగతి నూఁకుండఁగ యెత్తివచ్చెదు కూరుఁడా
ఘటో—పొడిపొడిజేయుచు నిన్నొక మాత్రనఁ బొంగడఁగించెదఁ జూచుమురా.
అభి—మత్త. పోటుబంటవె ధైర్యతివేనియుఁ బూనియుద్ధము సేయరా
ఘటో—వెడవెడమాటలు బట్కుఁగ నేటికి బీరము జూపుము వేగిరమే.
అభి—మత్త. నాటనేసెదఁ గాచుకొమ్మిక నారపమ్ములు మేనిపై
ఘటో—మడమనుద్రిప్పక నిల్చెదవేనియు మ్రిందఁగఁజేసెద నీ క్షణమే 5
అభి—మత్త. చాటుమాటుల శౌర్యమిక్కడ సాగదిక వధించెదఙ్.

ఓగోరీ ! పోకుము. ఎదుటనిలిచి యుద్ధముఁజేసి నీ పరాక్రమము జూపుము.

ఘటో—(అట్టహాసముజేసి) వెఱ్ఱిగా ! నేనా పారిపోవువాఁడను. ఇదిగో అస్త్రము సంధించి వచ్చెదను.

అభి—అట్లయిన నీవెంట నేమను వచ్చెద. (ఇరువురు నిష్క్రమించిరి)

సుభ—అయ్యో యేమిబుద్ధి ! పగవాఁడు పడిపడుచున్నాఁడే ! కాఁగాక ఈతఁ డర్జున పుత్రుఁడుగదా ! ఆహాహా ! భయంకరముగు వా స్తపోతువములు గావింప యుద్ధ మారంభించిరి.

ఉ. ఇర్వురిబాణసంచయము సమిద్ధమహోల్కలు రేగిరోదసిం
బర్వఁగవీరధనుష్ లతిమానుషతం జెలఁగంగ నొండొరుల్
గర్వవచోనిరూఢి వతిగాఢము గా విన గుస్సహంబుగా
సర్వదిగంతర శతటు సంధులు వ్రీయ్యఁగఁ జేసి రియ్యెడఙ్.

ఇదిగో నాముద్దులపట్టి యొనరించు నిరంపు రమరం గన్నులారఁ జూడుమంటి ఏమనుచున్నాఁడు. "ఓరి మదాంధా ! ఇదిగో నిన్ను క్రూర నారాచ వినిపాతంబుల ముక్కలు ముక్కలుగాఁ జెక్కెద" అదివిని వైరియు, "ఓరీ నిశిత ధారాదురీక్షంబు

5, 6 గజల్ పారసీమట్టు హిందుస్తానీ తోడిరాగము - ఏకతాళము.
అభి—పాడునది పల్లవి, ఘటో—పాడునది చరణములుగా పాడవలెను.

లగు క్రూరనారాచ పరంపరం గురియవలెఁగాని పొల్లుమాటలు గురియుట వీరంబు తెఱంగు కాదు, అనుచున్నాఁడు.

ఉ. అచ్చట క్రొమ్మెఱుంగులిడు నచ్చట రివ్వని మ్రోయు నిచ్చటన్
హెచ్చఁగ టంగుటంగురని యేఘనఁ దాకెడి నొండొంటితో
నిచ్చట భగ్నమై పడియె నీయెడల న్మిఱుమిట్లు గొల్పె నై
యచ్చరసంఘము ల్బెదర నచ్చట మింటికిఁ దూలె బాణముల్. 8

ఔరా! చూడఁజూడఁ బోరు ఘోరంబయినది. ఆరవంబులు వినిన నా గుండెలు తల్లడిల్లుచున్నవి. ఎట్టులుండునోకదా.

శా. జ్యానాదం బొకచెంతఁ దీక్ష్ణశరపక్షధ్వాన మింకొక్కచో
నానాదిక్తటభేది నిష్ఠురవచోనాదంబుతో జంతుహా
హానాదంబు లొక్కచో మఱియు శస్త్రీఘాత నాదంబుఁ బె
ల్లై నేలం దివిఁ గ్రమ్మి దుస్సహభయవ్యామోహము న్జేయుచున్. 9

క. అతఁడితనిమీఁదనొకమాఱితఁ డతనిం దాకి యణఁచు నిర్వురు మఱితు
ల్యతఁబోరి రాతఁడితఁడో యితఁ డాతఁడో తెలియరాక యేచిరి పెలుచన్. 10

వీఁడెవఁడో రాక్షసాధముఁడని తలంచితిఁగాని యింతబలశాలియని యెఱుఁగనైతి. ముక్కిడి రక్కసుఁడేడ! యిక్కడింది శతమన్యు పౌత్రునితోఁ బీరుతివియక పోరుటేడ! కావున నితని రాక్షసమాత్రునిగా నెన్నఁజాల. ఎవ్వరో గానము చేయుచు నిటు వచ్చుచున్నట్లు తోఁచుచున్నది. (దెసలు పరికించి పైకిఁజూచి) నారదునివలెఁ గాన్పించుచున్నాఁడు.

(నారదుఁ డాకాశగమనమునఁ బ్రవేశించి పరిక్రమించుచును)

నారాయణ వృత్తము

(నాదనామక్రియ - ఏకతాళము)

నార—శ్రీకరమాధవ దేవా హరి చిన్మయరూపక దేవా
ప్రాకటవైభవ దేవా హరి పావనకీర్తన దేవా
నీకిదె యానతి దేవా హరి సజ్జితదాసవ దేవా
చేకొను మామొర దేవా హరి చింతలబాపుము దేవా 11

సుగంధివృత్తము

(హిందూస్తాని భైరవి - అటతాళము.)

మానుఁడయ్య మానుఁడయ్య మానుఁడయ్య యుద్ధమున్
మేనరక్తధారలొల్క మించియాగ్రహంబునన్
గాన జంతుజాతిభీతిఁ గ్రమ్మిపాఱ నీగతిం
బూని యన్నదమ్ములయ్యుఁ బోర మీకు న్యాయమే. 12

(రక్తధారాసిక్తదేహులై యిద్దఱుం బ్రవేశించి నారదునకు నమస్కరించుచున్నారు)

సుభ—(నమస్కరించుచున్నది)

నార—ఏమి పాండువంశజులారా! ఇట్లు పోరంగూడదని కిన్కఁబూని పోరుచుంటిరి.

(ఇద్దరు వెలవెల పోవుచున్నారు.)

అభి—తపోధనాగ్రగణ్యా! మీరత్యద్భుతవాక్యము సెలవిచ్చితిరి. ఇరువురి నన్నదమ్ము లనియుఁ బాండువంశజులనియు నానతిచ్చితిరి. అదియెట్లో తెలియరాకుండె.

నార—

ఉ. ఈవల యింద్రనందనున కీమెను గాదిలి పట్టి వీడుగా
పావనికిన్ హిడింబకును బట్టి యతండు ఘటోత్కచుండు గాఁ
డో, వివరింపఁ బాండవకులోత్తము లిర్వురు నైతి రిట్లు గాఁ
గావున నన్నదమ్ములను గారొకొ బిట్టుగఁ బోరవచ్చునే. 15

ఘటో—సంయమీంద్రా! ఏమేమి ఈతండు మాకుఁ బినతండ్రి గారగు నర్జునపుత్త్రుఁడా.

నార—ఔనట్టే.

ఘటో—అట్లయిన భగవన్ముఖంబుననే వీరివారి సంస్కారంబు తెలియఁగఁ గోరెద.

నార—ఘటోత్కచా! నీ జననానంతరంబున నీతండ్రులేవురు నేక చక్రపురంబున కేగి యందు మీతండ్రి బకాసురుని సంహరించి పాంచాలదేశంబున ద్రౌపదినందఱుం బెండ్లియాడి మరలం గరిపురంబున కరిగి యందుం గొంతకాలంబుండి యింద్ర ప్రస్థపురంబునకుం బోయి యటనుండ నర్జునుం డొక కారణంబునఁ దీర్థయాత్రా తత్పరుండై ద్వారక కేగి వసుదేవ తనూజయగు సుభద్రం గరగ్రహణం బొనర్చి మరల నింద్రప్రస్థపురంబున కేతెంచి యచట నభిమన్యాభిధానుండగు నీతని జననాంతరమున భవజ్జనకాగ్రజుండగు యుధిష్ఠిరుండు మాయాద్యూతంబున సర్వ స్వము దుర్యోధనునకు నోడి కుంతిం గరినగరంబున వీరిం ద్వారకయందును నునిచి వనంబునకుం జనియె.

అభి—(ఘటోత్కచునికి నమస్కరించుచున్నాఁడు.)

ఘటో—(అభిమన్యుఁ గౌగిలించుకొని) తమ్ముఁడా! మిగుల నలయించితిగదా! ఈ దేవమునీంద్రుని యనుగ్రహ విశేషంబున నింతటితో మనకు దురాగ్రహంబు లుడిగె. (సుభద్రకు నమస్కరించి) అమ్మా! నాతప్పు సయిచుము. నాయెడ నెంగమిఁ బాటింపకుము.

సుభ—పుత్త్రకా! అట్టి యెడంగమి మాయందుం గలదుగదా.

ఆ. అవని దైవయోగ మనుకూల మగునేనిఁ। దోఁచు సుఘటమౌచు దుర్ఘటంబు
నడవిలోన బందు లలవడుదురటన్న। పలుకు కల్లగాదు పాండవేయ! 14

(ఇరువురిం జేరదీసి మేనులు నిమురుచు) పుత్త్రులారా! మిక్కిలి యలసితిరి.

(ఆనంద బాష్పములు నించుచున్నది)

ఘటో—(అభిమన్యు మేను నిమురుచు)

ఉ. తమ్ముఁడ! చాల డస్సితిగదా మృదుబాహుయుగంబునందు నీ
కమ్ములు నాటెనే, గళమునంటెనె గాయము గాత్రతోరు వ
క్షమ్మున గంట్లువారెనె ముఖమ్మున బిట్టుగ రక్తధారలుం
జిమ్మెనె హా! వెడంగుపనిఁజేసితి కోపము మీఁదెఱుంగునే. 15

అభి—సంయమీంద్రా! తామెటనుండి యెటకేగుచు నిటకువచ్చితిరి? మీయనుగ్రహంబున మేము సుఖవంతులమయితిమి.

నార—సుయోధనుఁడు పుత్త్రబంధు సహితంబుగఁ బరిణయోత్సవంబునకై ద్వారకకుఁ బోవుచుండఁగా నట్టి వేడుకం జూడ నే నరుగుచు మధ్యేమార్గంబున మీయేకపురి దుర్గంబు నారసి యిటవచ్చితి. పోయివచ్చెద.

సుభ—యోగివర్యా! నా పుత్త్రుల నిర్వుర నా కొసంగితిరి. ధన్యనైతి. మీకు నమస్కృతిదక్క నాచేయు నుపకృతి యేదిగలదు.

నార—సుభద్రా! మీకు సుఖంబు చేకూరుఁగాక. (నిష్క్రమించుచున్నాఁడు)

సుభ—వత్సా! ఘటోత్కచా! మాయక్కగారి దర్శనము కాకుండెనేమి?

ఘటో—అమ్మా! ఇదె తోడ్కొనివచ్చెద.

(నిష్క్రమించి హిడింబతోఁ బ్రవేశించుచున్నాఁడు)

(అభిమన్యుఁడు, సుభద్రయు, హిడింబకు నమస్కరించుచున్నారు)

హిడింబ—చెల్లియలా! నేఁడు నేత్రోత్సవంబయ్యె. పుత్త్రకా! అభిమన్యుఁడా! శుభంబు నొందుము.

ఘటో—మన మందఱము నవీనలతావికచ సుమనోగంధబంధుర వాతూలంబులకుం బ్రచారమార్గంబగు నీ నదీతటంబున నించుక సేపుగూర్చుండి యలయికఁ దీర్చికొందము. (అందఱు నిష్క్రమించుచున్నారు)

ఘటో—తమ్ముఁడా! ద్వారకానగరమునకు సుయోధనుఁడు పరిణయోత్సవమునకై చనుచున్నట్లు నారదముని వక్కాణించె. ఆ పరిణయోత్సవ మెవరిది?

అభి—అన్నయ్యా! అదియేకదా మిమ్ముఁజూచుటకుఁ గారణము.

ఘటో—ఆ కారణమ్మును మీర లీ దుర్గమారణ్య మధ్యమున సంచరించుటకుం గతమ్మును వివరించి చెప్పుము.

అభి—నా మేనమామయగు బలభద్రుని కుమార్తె శశిరేఖను చిన్నప్పటినుండియు నాకిచ్చెదమని పాటలుబాడి తుదకు నేఁడు మా బీదతనము నెంచి దుర్యోధనాత్మజుండగు లక్ష్మణునకిచ్చి పెండ్లిఁగావింపఁదలంచిరి. మఱియు మాయమ్మ వేఁడఁగా బలభద్రుఁడు కాటికిలేక మాయింటికిఁ జేరితిరని హీనోక్తులు వచించె. అక్కతంబున మేమచ్చటనుండ రోసి యెందేనింబోవచ్చుచు మాపుణ్యవశంబున నిచ్చటనిన్ను గంటిమి.

ఘటో—ఆహాహా! యేమేమి!

చ. తెలియఁడొ యా సురాప్రియుఁడు దిక్కులు వ్రక్కలు సేయు భీము దో
ర్బలఁ గిరీటి తీక్ష్ణతర బాణబలంబును నీ లసద్భుజ

బలమునకు నాదు శౌర్యమునుఁ బాండుతనూజుల నెల్లిదంబుగాఁ
దలఁచెనో భస్మసంవృత నిదాఘదవాగ్ని లటంచుఁ జెలంగఁడో. 16

ఇట్లు విను తమ్ముఁడా (ఇంచుక విచారించి) శశిరేఖ యభిప్రాయ మెట్లుగానున్నది.

అభి—నేనొక క్షణము గాన్పించకుండిన నచ్చెలియ మనుపదయే కాఁదయము.

ఘటో—అట్లయిన నా కన్నియ వేఱొకని సొమ్ము గానేరదు. ఇదె విను.

సీ. ధిమ్మని పదఘట్టన మ్మొనర్చితి నేని వసుధాతలంబెల్ల క్రుంగవలయు
ఘుమ్మని కరతాడన మ్మొనర్చితి నేని దిక్కరుల్ దిర్దిర దిరుగవలయు
హుమ్మని పటుగర్జన మ్మొనర్చితి నేని బ్రహ్మాండభాండముల్ పగుల వలయు
ఘుమ్మని విస్ఫాలన మ్మొనర్చితి నేని ప్రళయరుద్రుఁడు భయంబు పడగవలయు

గీ. కాఁడె భీమసుతుఁడు ఘటోత్కచుఁడు వీఁడు । కండకావర గిరీంద్రగణ్యుఁ డీవి
కేను గలుగంగ నదిఁ జింతయేల నీకుఁ । దమ్ముఁడా! శశిరేఖ నీసొమ్మనమ్ము

అన్నన్నా! పాండవుల నడవికిఁ బుచ్చితిమిగదా యని గర్వమున దుర్యోధనుఁడు మన్నుమిన్నుఁగానక యీపనిఁగూడఁ దలపెట్టెఁగా కాసిమ్మ నాకర ప్రహారంబుల చవిఁ జూచుఁగాక. తమ్ముఁడా సుముహూర్త మెప్పుడు?

అభి—రేపే సుముహూర్తమని భీష్మద్రోణులు నిశ్చయించి చెప్పిరి.

ఘటో—ఏమేమీ! భీష్మద్రోణులుగూడ నిట్టిపనుల కవలంబించిరే!

అభి—అగ్రజా! ఆర్యులగువారి నిందు నిందింపవలసిన పనిలేదు. వారు గాంగీకారముగా వచ్చి చెప్పగా మామామ వెంటనే యంగీకరించె.

ఘటో—చెల్లితమ్ముఁడా! నీవు వినయోక్తులఁ జెప్పరాదు. పట్టెడు పొట్టకూటికై యాశించి కుత్సితుఁడగు నా ధార్తరాష్ట్రుని చెడునడవుల మెలంగుదురే ఆఁ! ధార్తరాష్ట్రుఁడన్న దలంపువచ్చెను. ఆ చీకు గ్రుడ్డిముసలివాఁడిట్టి పని కెట్టు లొడంబడె నీ వొంటరివై యుంటివని వీరందఱు నిట్టి చెడుపన్ని కలుపన్ని మీరూరు వెడల వచ్చుచుండఁ బిడుగుమొత్తిన తాళ్ళవలె నూరకుందురా? సర్వజ్ఞుండగు శ్రీకృష్ణుం డెట్టు లంగీకరించె. ఇట్టి దుస్సంబంధమునకు రేవతి యేతెరంగునఁ దలయూచె!

సుభ—అన్నా! ఘటోత్కచా! మా చిన్నన్నయ్యను మా పెద్దవదినను వీరిలో జరిగణించుట పాడిగాదు మాచిన్నన్నగారు పాండవపక్షపాతి యనుట లోకప్రసిద్ధమే కదా! మావదిన యీసంబంధము వలదనియు నభిమన్యునకీయవలె ననియుఁ జెప్పం బోయినఁ గడుపుకూటికి ననపంచజేరిన వానికిఁ బిల్ల నెట్లిత్తు మని చెప్పె.—

ఘటో—హాహాం! ఏమి! కిరీటమునఁ దెరుగని మాటలు! ఇఁక నాలసింపఁ జనదు పోయివచ్చెద. (చిటిక వైచుచు)

వసంతవృత్తము.

తలగకు తలగకు తమ్ముడ వినుమా । యిలగల మనుజుల నెల్లను మాయా ; బలము వికేదముగ ద్వారకలోనం । గలశశిరేఖా కాంతం దెత్తుక్. (అనిపోవుచున్నాడు)

---

18 ఇంగ్లిషు బ్యాండుస్వరముగాఁ బాడనగును.

అభి—అమ్మా! అఘటనఘటనా సమర్థుండగు ఘటోత్కచుఁడు తినినంతయుఁ జేయును. ఈవేళకు ద్వారకకుం జేరియుండునా?

హిడింబ—బాలకా! మాయాబలంబులు నీవెఱుంగవు. ద్వారకానగరమునకు రిబోవ నింతతడవు గావలయునా? శశిరేఖ యెందుండెనో వెదకుచుండెం గావలయు.

సుభ—ఔను. వెదకుట దుష్కరమే. ఆబలభద్రుఁడు శశిరేఖను రాణివాసమున నుంచి పోటుటీగకయినఁ జొరకుండఁజేసి కాపాడుచుండె. ఈసంబంధ వైకల్యము వలన మఱింత జాగరూకుఁడై యున్నాఁడు.

హిడింబ—మాయలముందర మనుష్యమాత్రుని జాగరూకత యేమి పనిజేయును. సందేహమువలదు. ఈపాటికి వచ్చుచుండును.

(మంచముపైనున్న శశిరేఖందోడ్కొని ఘటోత్కచుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

(సుభద్రాభిమన్యులు నివ్వెరపోవుచున్నారు.)

సుభ—శశిరేఖా! శశిరేఖ! లెమ్ము లెమ్ము. (కొట్టి లేపుచున్నది.)

శశి—(లేచి దిక్కులు పరీక్షించుచు) ఏమిది! నేనెక్కడనుంటిని! ఈయాశ్చర్య మేమి! ఆర్య సుభద్రయు నా ప్రాణప్రియుఁడును, ఆఁ! ప్రాణప్రియుఁడా! ఔను ప్రాణప్రియుఁడే. (దిగ్గునలేచి) ఎవ్వరో క్రొత్తగా నిర్వురు కాన్పించుచున్నారు. కలయగునా! ఆరాటమునందుంటచే భ్రమపడియుంగునా అత్తా.

సుభ—అమ్మా! శశిరేఖా! కలవరపడకు. ఇది ద్వారకాపురముకాదు. ఇతఁడు మీ బావగారు ఘటోత్కచుఁడు. ఇది యాతని యాశ్రమము. ఆమె యాతని తల్లి హిడింబ. ఇతఁడు మాయాబలంబున నిన్నభిమన్యునకు వివాహముచేయ నిచటికిఁ దెచ్చె.

శశి—ఆహా! బ్రతికితిని. దైవానుగ్రహ మిట్లు జేసినది. దైవానుగ్రహ మననేమి! మా బావగారి యనుగ్రహము.

ఘటో—తమ్ముఁడా! అప్పటి కిది సత్యమౌట చూచితివా. [illegible] వివాహ ప్రయత్నములు [illegible] (నిష్క్రమించుచున్నారు.)

హిడింబ—మనము వివాహంబునకేగి [illegible]

(అందఱు నిష్క్రమించిరి)

చతుర్థాంకము.

శ్రీ

మార్కండేయస్వామినే నమః

శశిరేఖానాటకము.

పంచమాంకము.

(ద్వారకానగరమున శశిరేఖమేడపై శశిరేఖవేషముతో ఘటోత్కచుఁడు మంచముపైఁ బరుండి ప్రవేశించుచున్నాఁడు.)

భ్రమ—(మెల్లన మంచముదగ్గరకువచ్చి) సఖీ! శశిరేఖా! శశిరేఖా! (కొట్టిలేపుచు) ఇంకనీవు లక్ష్మణుఁడెక్కత్తెగా దైవమువ్రాసినాఁడు. ఇప్పుడు అమ్మాయెందులకు నీవురాగ వరిపంచుకొనియెదవు? అభిమన్యుఁడేలాగుననైనను ఛిద్రయగునని యాలోచించుటకైనఁ దల్లినివెంటఁ బెట్టుకొని యెక్కడికోపోయెను. లెమ్మా.

(చేయిఁబట్టి లేవదీయఁబోవుచున్నది)

శశి—ఊఁహుఁ. (చేయిఁ ద్రోసివేయుచున్నది.)

మధు—ఏమమ్మా! మేముచెప్పినమాట వినవా?

(రెండవచేయిఁబట్టి లేవఁదీయుచున్నది)

శశి—(మేలి ముసుఁగు వైచికొని) చెలులారా! నాప్రాణనాథుఁడొకసారి కన్నులకైనం గనపడకుండ దయశాలియగు మాతండ్రి చెల్లెలితోఁగూడ నూరు వెడలఁ గొట్టెనా?

భ్రమ—లేదు, లేదు. నీతండ్రి మొదలగువారు వెళ్ళవలదని యెన్ని విధములఁ జెప్పినను మానక కొన్ని పరుషోక్తులాడి వెళ్ళిపోయెను.

శశి—హా! ప్రాణనాథా! నేటితో నాకు దూరముగాఁడ నైతివిగదా. ప్రాణములెట్లుగ నిల్పుదును? అన్నన్నా! తుచ్ఛుఁడగు లక్ష్మణకుమారుని చేతితో నాకంఠమున మంగళసూత్రమును గట్టించుకొననా!

మధు—తప్పుతప్పు. అట్టిమాట లాడవచ్చునా! తనకు లభించిన పెనిమిటి దైవమను కొనవలయునుగాని కూళతెఱువలవలె నిట్లు నిందింపరాదు. రమ్మా. [దింపుచున్నారు]

భ్రమ—అంతయు సిద్ధమైనది. ఇప్పుడీ మోడిసేయుటయేల? వివాహమునకు విఘ్నమువచ్చెనేని నీతండ్రికి నపవాదము వచ్చును. అది నీది గాదా, నీవు నలువురి నోళ్ళలోఁ బడుట తగునా? యీతాంబూలమును జేతఁబుచ్చుకొనుము.

శశి—మీపెండ్లి పెత్తనములుగాను, నన్నేలఁ జంపెదరే. నన్ను బందుకొనవనిందు దైవయోగమైనను మాఱవలసినదే కాని నేనామూర్ఖుని లక్ష్మణుని వివాహమాడను.

మధు — పెండ్లివారందఱువచ్చి సిద్ధముగనున్నారు. నోరుచేయకుము. ఇఁక మసల వలదు. (పరిక్రమించుచున్నారు.)

(కౌరవులును యాదవులును యథార్హపరివారముతోఁ బ్రవేశించుచున్నారు.)

భ్రమ — శశిరేఖా! ఇంతవరకును నీవు గడుసుదానవనుకొంటిమిగాని యింత వెలవని యెఱుఁగనైతిమి. కామోద్రేకముచేఁ బ్రమాదవశమున నెవనినో యొకని గామించి యదియె పాటిగా నెంచుట తగదు. అభిమన్యుఁడే కాని లోకమున నర్హుఁడైన పురుషుడు లేఁడా! అట్లయిన నెల్లయువతులకు నభిమన్యునియందె యనురాగతోత్పత్తియగునా! మనస్సుఁ ద్రిప్పుకొనుము. లక్ష్మణుఁడును గుణశీలరూపవయస్సులచే నెన్నదగినవాడు, రాజరాజైన దుర్యోధనునికి పుత్త్రుఁడు. దుర్యోధనుఁడనిన సామాన్యుడా!

ఉ. ఆమణికుట్టిమంబులును నాకనకాంచిత సౌధసంచయం
బా మృదుపుష్పవాటికలు నాహయపఙ్క్తి శతాంగకుంజరం
బా మహిపాలసంచయ సమాహృతభూరి మహోపహారముల్
భామరో నీపరంబు లగుఁబాయక లక్ష్మణుఁ బెండ్లియాడినన్.

శశి — చెలికత్తెలారా! మీరు చెప్పిన యైశ్వర్యములన్నియు వేయిమంది లక్ష్మణులును అభిమన్యుని పాదనఖతుల్యములుగావు. నేనుమున్నె యభిమన్యుని మానసిక వివాహమొనరించుకొంటిని. ఇపుడు మరల నాకు వివాహముజేయుదురా. హా! కానిండు చెలికత్తెలారా! మీకీ వెఱ్ఱియేమి! సుశీలవతులగు యువతులకు మన మెవరియందు నాటునో ఎన్ని జన్మములకైన మరల వారినే కోరును గాని లోకాభిప్రాయమునకును మఱిపోయిన బంధువులయానందమునకును వెరచి వేఱొకనియందు వర్తించునా! అనురాగవతుల మనస్తత్త్వము లితరుల కగోచరములు. ఐనను చిన్నప్పటి నుండియు నాతోఁ దిరుగాడుచుండు మీరు పిలిచితిరిగాన వివాహోత్సవముం జూచుటకు నేనుగూడ వచ్చెదను. ఊఁ! పద (పరిక్రమించుచున్నారు)

భ్రమ — పెండ్లివారందఱు వచ్చుచున్నారు. ఇఁక మసలకుము. పోదము పద.

(కౌరవులును, యాదవులును, యథార్హపరివారముగఁ బ్రవేశించుచున్నారు, తూర్యములు మున్నగు మంగళధ్వనులు మ్రోగుచున్నవి.)

భ్రమ — చెలీ! మూతి ముడ్చి విరక యీసుందరాకారుని లక్ష్మణకుమారునిం జూడుము.

బంధురవృత్తము.

(హంసధ్వని - ఆదితాళము.)

కుతుకము మనమునఁ బెనఁగొనవంతా కోమలరూపునిఁ గన్గొనుమా
రతనపు మకుటము శిరమున మెఱయన్ రాజిలులక్ష్మణ బాలకుఁడున్
అతులమహిమకున దశదిశలోలయన్ హాసముగ నంగరఖా దనరన్
జతయగు చెలికని జనములుబొగడం జాలుహుషారున వచ్చుఁజెలీ. 2

శశి — నే జెప్పఁదగినదంతయు నిదివఱకే చెప్పితిని. అదృష్టము పరీక్షార్హముగదా.

(పరిక్రమించుచున్నది.)

(లక్ష్మణునకు శశిరేఖకు నడుమ తెఱ వైచి పెండ్లిపీటపైఁ గూర్చుండబెట్టుచున్నారు, పురోహితులు తాంబూలము లందికొనుచున్నారు. వాద్యగాండ్రు ప్రవేశించుచున్నారు.)

విష్ణుశర్మ—మేళము చెయ్యండిరా, మేళము చెయ్యండి.

(మంగళధ్వనులు మ్రోగుచుండగా, బలభద్రుఁడు రేవతి లక్ష్మణునికిఁ గాళ్ళుకడిగి కన్యాదానముం జేయుచున్నారు.)

విష్ణు— అయంముహూర్తస్సుముహూర్తమస్తు.

రామావధాని— (తుమ్ముచున్నాఁడు.)

దుర్యో—

క. ఆచెలువున కీచెలువయు । నీచెలువకు నాచెలువుఁడు నెనయై యెలగి యొం
డా్రిచంద్రుఁడు నిశయుంబలెఁ । దోఁచిరి జోడనఁగ నిట్లు తులఁదూఁగవలెన్. 3

ఆచార్యవర్యా! ఇంక నేటితో నాభారము తీరినది. పెండ్లికుమారుఁడగుట కన్నులారఁ జూచి సంతసించితిని. ఇట్టికోడలు లభించుట కేవలము నాయదృష్టము. అభిమన్యునకిట్టి కన్నెమిన్న లభింపకపోవుట వానిభాగ్యహీనతయే. కొడుకుఁగోడలు నింటం దిరిగెడు ముచ్చటం జూచిన నాతపస్సంతయుం బండినట్లే.

రామా—(తిరుగఁ దుమ్ముచున్నాఁడు.)

దుర్యో—(కించపడి చూచుచున్నాఁడు.)

విష్ణు—(రామావధాని దరిఁజేరి యపవారించి.)

ఆ. అనువుమీఱు సమయమునకదె నీకిది । పొడుముఁ బిల్చియైనఁ బడకఁ దెచ్చి
ముక్కులోనఁ బొసఁగ నెక్కించియైనను । దొడ్డచప్పుడేసఁగఁ దుమ్మవయ్య. 4

రామా—బాగుగానున్నది. చావును నేనువా యేమి? నాకు తుమ్మురానేరాదు. ఒకవేళ వచ్చినను నేను రెండవతుమ్ము తుమ్మను. కావలసిన యెడల నీవు తుమ్ము.

విష్ణు—నీపుణ్యము నెమ్మదిగా మాటాడవయ్యా! దుర్యోధనచక్రవర్తీ! చూచితివా బలభద్రునకు మనయందుఁగల ప్రేమాతిశయము?

దుర్యో—కావుననే కృష్ణుని యాటలు సాగినవి కావు.

రామా—(తుమ్ముచున్నాడు)

విష్ణు—నీపుణ్యమాయెను పెండ్లి కానీయవా యేమి? నీతుమ్ములు కాల.

రామా—నేను మాటఁబడువాఁడను గాను. ఒకమాటకుఁ బదిమాటలందును. నాతుమ్ము కాలిపోవునా! నీవు కాలుదువు నీకుండలములు కాలును. ఇంక నున్నవి యన్నియు నీవే నీవే నీవే. నీవన్నియు గాలును.

విష్ణు—(సరోషముతో రామావధాని జుట్టుఁబట్టుకొనబోవుచున్నాఁడు.)

భీష్మ—విష్ణుశర్మా! కాలాతీతమగుచున్నది. ఇంకను తెరదీయ వేమి?

విష్ణు—(తెరతీసి) అబ్బాయీ! లక్ష్మణా!

లక్ష్మ—(చూచివణకుచు) అవవవవ! అమ్మయ్యో!

దుర్యో—ఏమోయి నాయనా! యిట్లు వణకెదవు. నీకేమి భయము.

లక్ష్మ— నాకేమో యొడలు కంప మెత్తుచున్నది.

దుర్యో— (పట్టుకొని) భయపడకు శశిరేఖయుం బోలె శశిరేఖ నీకు లభించి యుండఁగా నిట్లు వెఱచుచుందువే తండ్రీ ! మరల నొకసారి చూడుము.

లక్ష్మ— (చూచి) బాబో బాబో ! హూహూహూహూ !

భీష్మ— ఏమిరా పిల్లవాఁడా మతిగతి పోయినదా యేమి ! భూతావేశమైనదా !

లక్ష్మ— (మరలఁజూచి) తాతగారూ! భూతముగాదు, పిశాచముగాదు అమ్మరొయ్యో!

(పారిపోవుచున్నాఁడు.)

రామా— ఆహాహా ! ఇహీహీ ! ఉహుహూ ! హహో !

(చప్పట్లు కొట్టుచున్నాఁడు.)

ద్రోణు— (లక్ష్మణుని చేయిఁబట్టుకొని) బెదరకు రమ్ము.

(పీటపై గూర్చుండఁ బెట్టుచున్నాఁడు.)

లక్ష్మ— అమ్మో ! అమ్మో ! పెద్దపులి పెద్దపులి వచ్చిపోతిని. వచ్చిపోతిని మీదికి వచ్చుచున్నది. పొండు పొండు (పరుగువారుచున్నాఁడు.)

దుర్యో— (ముఖమున విచారముదోపఁ నిర్విణ్ణుఁడై) ఏమీ యీ యపకీర్తి ! పిల్లకి మతిపోయినది. ఏమిచేయుదును. చెప్పువారికి చెప్ప సందైనది, నవ్వువారికి నవ్వ సందైనది.

రామా— విష్ణుశర్మ ! ఇదె నాకునమ్మ [illegible]. ఈతఁడు [illegible] మతిపోయిన కొడుకునకు వివాహము చేయుచున్నాఁడు. ఎంతకాష్టమో [illegible]

సీ. శ్రుతులు పురాణంబు లితిహాసములుస్మృతుల్ చెలఁగి పల్ రీతి ఘోషించుఁగాక
మతము లన్నియును సమ్మతిబూని యొకటియై చెలఁగి పల్ రీతి ఘోషించుఁగాక
హితవర్గ మంతయు నెన్నెని బోధలఁ జెలఁగి పల్ రీతి ఘోషించుఁగాక
బాంధవావళి యేల కలదిది కలదని చెలఁగి పల్ రీతి ఘోషించుఁగాక

గీ. మతిచెడిన యట్టి పోరుకు బ్రతికియుండు । నట్టిచో నకు వివాహం[illegible]
దంపతులకెంచ నతిసుఖ దాయకములు । [illegible] చూడ [illegible]

బుధులారా ! బలభద్రుని కెంత యవివేక కలవడెనో చూడుఁడీ.

క. ఇతఁ డతిపక్షపాతమున [illegible] లక్ష్మణుఁడెంత [illegible]
సుతైకవిలాసయౌ సుతను [illegible] కోడలిగా
[illegible] యోజింపఁగా వలఁచె పెద్దల [illegible]
ర్మతులకు తల్లిదండ్రుల [illegible] లలంపఁగాఁ దగున్.

మఱియు,

చ. ఉవిదల కెట్టి కష్టముల నోర్చి [illegible] ! మూర్ఖుఁడౌ
ధవుని సహింపఁగా వలెను దంపతు [illegible] పూర్వపుణ్య [illegible]
వశులు గాని [illegible] కాంచన [illegible] లవేల [illegible]
[illegible] మదియేల సన్మణి [illegible] భూషణజాల మేటికిన్.

ఔరౌరా! బలభద్రా! గాయకపాయియయిన నిట్టి స్నేహమునకై పరమహంస విక్రియయుఁ జేయఁజాలరు.

గీ. ఎల్లవిధములఁ దగిన మేనల్లుఁడైన యర్జున విహాజుఁడుండఁగ వలచి విడచి
కూఁతు లక్ష్మణునకు నీయఁ గోరెనితఁడు! కూలి కేవఁడేని విసమును గ్రోలనగునె 8

మేనల్లునికిఁ బిల్ల నిచ్చుటకయి శ్రుతిస్మృతు లుద్ఘోషించుచుండ నవియెల్ల నిరాకరించి వేరొకచోకే మూత్రుఁడును భీరువునగు నీ లక్ష్మణుని దెచ్చి వివాహము సేయుటకేలా బలభద్రుఁడు కృతార్థుఁడయ్యె.

ఆ. ఎన్ని యెన్ని మంచు లిప్పించె నేనియు । నెన్ని యెన్ని రక్షలిడుచునున్నఁ
గన్నవారివలనఁ గలిగిన గుణములు । మారఁజాల వెట్టి మానవులకు. 9

కావున దుర్యోధనునకిట్టి వెకిలివాఁడు పుట్టెననుట చిత్రము గాదు.

ఉ. పెండ్లికిఁ బూర్వ సాధ్యులయి భీష్ముఁడు ద్రోణుఁడు గల్గియుండియుం
బండితులయ్యు మున్ను గను బాగుగ నిర్వురి నాడి కూటముల్
గొండొక చింత సేయకయ్యె కూర్పఁగ వచ్చునె యేకనాడిలో
నుండెడు వారిఁ గూర్చుటకు నొజ్జలు సేతురె యెట్టివారలున్. 10

అదియునుంగాక,

గీ. దంపతుల యానుకూల్యముఁ దలఁచుచోట । భార్యకంటెను నొకహా[illegible]తఁ శ్రేష్ఠుఁ
డగుట యనుచితంబు గాక వ్యత్యయమునిట్లు । కలిసినయెడం గనిరి యెట్టి కాలమహిమ.

ఔనౌను.

గీ. పువ్వుతోడ దావియును గూడి పొసఁగుకీర్తి । క్షీరమును నీర మొకటియై చెలఁగినట్లు
ఫలము రుచియును గూడి సొంపలరుపోల్కె । భార్యయును భర్తయేకతఁ బరగవలయు

సీ. తనకు నాధారమగు తరువర శాఖను గొడ్డంటునరికెడు కుమతియేని
తరుణిగాఁ గలదని తలపోసి మొసలిపై జలము దాటఁ దలంచు జడుఁడు నేని
ఆలానమానని యాత్మపాదంబున మదకరి బంధించు మందుఁడేని
బాహుయుగ్మము జాచి పట్టఁగ నిఁక బరతెంచు నేరడ్డుకొను పతిహీనుఁడేని

గీ. వీనిదాంపత్య మనుకూలమౌనటంచుఁ । దలఁపఁజాలఁడు బాలిక తల్లిదండ్రు
లిట్లు కనుగొనకుందురే యింతకన్న । నొయ్యబొమ్మకు నిక్కన్నెఁ గూర్పఁదగదె.

ఎంతటివారును గొన్ని యెడలఁ బొరపాటుఁ జెందుదురు. ఏమంటే,

క. తనయకు నరసుతుపైఁగల । యనురాగము నమ్మ సేయు టహర్ణము గాదం
చును హాలధరునకుఁ దోఁచమి । ఘనతరమగు నద్భుతంబు గలిగించెమదిన్. 14

కన్యారాశికిని వృషభరాశికిని లంకె యెట్లు కుదురును? స్వవాక్యార్థణము కన్య నొసఁగినవానికి మంచియల్లుఁ డెట్లులవడును! దుర్యోధనా! ఏలవిచారించెదవు.

ఉ. సొమ్మునశించునప్పుడు యశోవిభవంబులు హానిఁ జెందుచో
నిమ్మగ గాఢనిద్రి హరియించును దుఃఖము నట్టు లీవివా

హామ్మునఁగల్గి తాపమున కాతతనిద్రయె మేటియౌ శర
ణ్యమ్మగుఁగాన నేఁగి విజనమ్మగు చోటుఁ బరుండుమి త్తరిన్.

విష్ణు—ఔరౌరా! నీవిట్లు పేలుట కెవ్వరాజ్ఞయిచ్చిరి.

రామ—ఎవ్వరా! ధర్మదేవత, కన్యాదానము కాకపూర్వము నిరాఘాటముగా మరల వివాహముఁ జేయవచ్చునని యనేక శ్రుతు లుద్ఘోషించుచుండఁగా బలభద్రుం డింకనయిన శశిరేఖం దీసికొనిపోయి వివాహప్రయత్నము చేయఁడేమి?

పురో—(లక్ష్మణునిఁ దీసికొనివచ్చి) కూర్చుండుము. కూర్చుండుము.

లక్ష్మ—(లేచి) (జంఝూటి. ఝుల్వాతాళము.)

పంచచామరము॥ బలా బలా బలా బలారి ప్రాణమైన యింతిరో
కలాధినాథు రేఖయౌనొ కంతుచేతిబంతియో
యిలాతలంబునందు దీని యీడుచేడెఁ గందుమే
హాలాంకుపుత్త్రియౌర యెంతయందగత్తె చూడఁగన్. 16

(కాఁగిలించుకొని) ఓయిబాబో! ఒడలు మండిపోవుచున్నది.

(వెల్లకిలఁ బడిపోవుచున్నాఁడు. సభ్యులు నవ్వుచుఁ జప్పట్లుకొట్టుచున్నారు)

కృష్ణ—(మందహాసముఁ జేయుచున్నాఁడు)

లక్ష్మ—అడుగో కన్ను లెఱ్ఱ జేయుచున్నది. నాకు బుద్ధిలోపమువచ్చినది. మావాండ్రందఱు నిన్ను బెండ్లియాడుమని తీసికొనివచ్చినందున వచ్చితిని. ఇఁకనెన్నఁడు నీమీదఁ గన్నయిన వేయను. నన్ను రక్షింపుము. (నమస్కరించుచున్నాఁడు)

దుర్యో—లక్ష్మణా! ఏమిగ్రహచారమిది. ఎన్నఁడును నట్టిపల్కులు పల్కువాఁడవుగావు. గురువర్యా! ఏమి యీపురాకృతప్రారబ్ధము. పెద్దలగు మీరందఱు నుండియు దీనికింబ్రతిక్రియ నాలోచించరేమి!

ద్రోణు—మాకును మనస్సు తల్లడపడుచున్నది. ఎంత యాలోచించినను గారణము తెలియరాకున్నది.

భీష్మ—మరల నొక్కసారి ప్రయత్నించిచూతము.

(లక్ష్మణునిఁజేకొని పీటపైఁ గూర్చుండఁ బెట్టుచున్నాఁడు.)

భ్రమ—మధుకరికా! చూచితివా? శశిరేఖయనినట్లేయయినది. చూడుపాపమెటుల విచారకలితురాలై యున్నదో! ముఖముచిన్నదాయెను. కన్నులనుండినీరుగారుచుండెను. ఏదియో క్రూరనిశ్చయమును దెలుపుడు నేయారక్తవర్ణ మధికమాయెను. దేహము చలించుచున్నది. మనస్సు వికలత్వము నొందుచున్నది. ఇఁక నేమున్నదే!

మధు—కాదటే! లోకైక సుందరుఁడగు నభిమన్యుఁ డెక్కడ? నిర్భాగ్యుఁడగు లక్ష్మణుఁ డెక్కడ? లేడిపిల్లలను దున్నపోతుతో జతపఱచినట్లున్నది.

భ్రమ—శశిరేఖ తొల్లిటిజన్మమునఁ జేసినపాపఫలమిది. మల్లెపూవును గోరింతకంపపయిఁ బారవేయవలసివచ్చెనే మే?

మధు— రేవతి కస్వాధీనమై యుండకున్నదిగాని లేకున్న నీసంబంధము కానిచ్చునా!
భీమ— ఇప్పుడుచూడవే, మరలమారిపోయినది. అదిగో లక్ష్మణునివలచుచున్నది.
దుర్యో— ఇక్కడికిఁగలిగిన పరాభవము చాలును. ఎట్లో గడచి పురికిం బోదము రండు.
శశి— ఓనాథా! సర్వసుఖంబుల విడిచినదైనను నీయట్టి మనోనాధునిఁబూజించుట భార్యనైన నాకుఁ బరమధర్మము.

వసంతకోకిలవృత్తము.

(హిందూస్థానీతోడి – ఏకతాళము.)

మనోహరాంగ నాకునీవు మాటలెంతిరో । మనోజుఁడాక జేవుఁజేసె మాటిమాటికిన్
ధనాధినాధునూనుడైనతావకాకృతిం । గనంగఁజాలఁడౌర నాదు కాంతుఁడీరెగా. 17

షట్పదవృత్తము.

(జంఝూటి – ఆదితాళము.)

వారువారు బలుకవిందు వాటమైననీస్థితిం । దేరిచూచి కనులకర్వ్యదీరె నేడు చక్కఁగా
సారమారయుటకు నేర్పు చాలకేగునిన్నుడం । గోరనైతి నహాహ! నేఁడు గూర్చె దైవ [మిద్దరిన్.

(శశిరేఖ ముందడుగు వేయుచున్నది. లక్ష్మణుఁడు క్రమముగా వెనుకకు తగ్గుచున్నాఁడు. శశిరేఖ లక్ష్మణుని వీఁపుపైఁజఱచుచు ఘటోత్కచాకారముఁదాల్చి ప్రవేశించి)

ఘటో— ఊఁ! పోయెదరేమి? ఎక్కడికిఁ బోయెదరు! కురువులమునకు మేకును నేను నేడు మిమ్ములనందఱింగాలఁబెట్టి నేలరాచెద
దుర్యో— తాతగారూ! నిష్కారణముగా మనలక్ష్మణునకు మతిబోయెననుకొంటిమి. ఇదియెక్కడిశశిరేఖ, ఇదియెక్కడి పెండ్లి! ఇదియేదో బలరామకృష్ణులు మన మీద బన్నినమాయగానున్నది. చూచుచు రాక్షసియని తెలియలేకపోతిమి.
ఘటో— ఓరోరి! ధార్తరాష్ట్రా! మిమ్ములనందఱింబొరిగొనవచ్చితి. (సుయోధనుని వీఁపుఁజఱచుచున్నాఁడు, బలరామునిఁ ద్రోచివైచుచున్నాఁడు)
రేవ— అయ్యో! మాశశిరేఖ యేది! శశిరేఖా!
భీమ— మధు- యెల్లచోటుల వెదకితిమి ఎక్కడను గానరాదు ఈరాక్షసుఁడెవఁడో శశిరేఖను మాయజేసి యుండును. మనప్రాణములుండినఁ దరువాత చూచుకొందము పోదమురా. (ముప్వురు నిష్క్రమించిరి)
ఘటో— శా॥ ఔరౌరా యిదె భీమనందనుఁడ నే నాభీలదుర్వారదో
స్సారస్ఫారఘటోత్కచుండ నిపుడీసంగ్రామరంగంబునం
గౌరవ్యాధములన్ నృపాపశదులన్ గావించి పోఁదోలెదన్
సారంగాక్షి నొసంగి లక్ష్మణున కిచ్చెం బెండ్లిఁ గావింతు రే. 19

(లక్ష్మణుఁడు నిష్క్రమించుచున్నాఁడు)

ఘటో- ఓరీకురుకులపాంసనా! పెండ్లివినోదముఁ జూడవచ్చినందులకై బహుమానము

గా నీనెత్తురు ద్రావి కండలు గ్రద్దల కెగురవైచెద.

(కంఠముఁ బట్టుకొనఁ బోవుచున్నాఁడు.)

దుర్యో— భీష్మద్రోణులారా! రండు. ఇది బలరామకృష్ణుల పన్నుగడ, దీనికిఁ బ్రతిక్రియ తర్వాత నాలోచింతము. రండు, రండు,

(దుర్యోధనుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

ఘటో— భీష్మద్రోణులారా! మేనల్లుఁ డభిమన్యుఁడుండ నవలక్షణుండగు లక్ష్మణునకు శశిరేఖనిమ్మని రాయబారమునకు వచ్చితిరే! సుముహూర్త నిశ్చయముఁ జేసినది మీరే కదా! మీరు నిశ్చయించిన ముహూర్తము వివాహమునకు గొప్ప సందడిగా జరిగినది. హుం, (వెంటఁ దరుముచున్నాఁడు.)

(భీష్మద్రోణులు నిష్క్రమించిరి.)

ఘటో—బలరామా! తగుదునని దుర్యోధనునితోఁ జుట్టరికముఁ జేయఁబెనగులాడితివి. అభిమన్యుఁడు నీ కూఁతునకు మగఁడౌరుఁగదా! నీవక్రమమునకు సిద్ధపడిన న్యాయము పాడుచఁబడదే దైవము లేఁడే! నేఁడు మీయందఱు లేచినదినము మంచిది. నేనును మాయమ్మ సుభద్రయు నిక్కడికిఁ బోవలదని మాన్పించితిమి గాని యభిమన్యుఁడే వచ్చినయెడల నతనికిఁగల్ల బాల్య చాపల్యముచేతను, మీపైఁగల కోపమ్ముచేతను, సమరరంగమున మీపెద్దపెద్దల నందఱిని నేల రాచిపోవును గదా! నేను దూరమాలోచించి యెట్లైనను ఘనసత్వముగల వారముగదా యని యూరకుంటిని. పోపొమ్ము ఇచ్చగలదేని నాయాశ్రమంబునకు వచ్చి శశిరేఖాభిమన్యుల వివాహోత్సవము కన్నులారఁ జూడుము.

(బలభద్రుఁడు తలవంచికొని నిష్క్రమించెను.)

ఘటో— (శ్రీకృష్ణునకు నమస్కరించి)

దోధక వృత్తములు

పాండుసుమాశ్రు శుభంకరవీక్షం | పండితలోక వికాసకటాక్షం
ఖండితపాప జనోద్యమదీక్షం | చండభుజం ప్రణమామి సుదక్షం 20
కారణకారణతాస్ఫుటభావం | కూరమహాసుర కాననదావం
నారదమౌని సమీహితసేవం | ధీరనుతం ప్రణమామి సుదేవం. 21
దీనజనావన కార్యవిలోలం | మానిజనాధిక పాలకలీలం
ధ్యానపరాత్మ విహారసుహేలం | జ్ఞానధనం ప్రణమామి సుశీలం. 22

శ్రీకృ— (మందహాసముఁ జేయుచు) వత్సా! పాండవహిత మొనర్చి నీజననము సార్థకపరచుకొంటివి నీవొనర్చిన కార్యమునకు మిక్కిలి సంతసించితి. నీవు వచ్చి శశిరేఖను దీసికొనిపోవుట మొదలు సర్వము నెఱుంగుదు. భవితవ్యమగు కార్యము మఱలింప నశక్యముగావున నూరకుంటిని. నీవు సత్వరంబుగఁ ద్వదీయాశ్రమంబునకు వెడలి వివాహకృత్యమందు జాగరూకుండవై యుండుము, శుభమగుఁగాత. నే నంతఃపురమునకు వెడలెద. (అందఱు నిష్క్రమించిరి.)

శ్రీ

మార్కండేయస్వామినే నమః.

శశిరేఖానాటకము.

షష్ఠాంకము.

(ఘటోత్కచుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

ఘటో — నేననుకొనిన వన్నియు సమకూడినవి. అభిమన్యునకు హితముచేసి శ్రీకృష్ణుని దయకుఁగూడఁ బాత్రుఁడ నైతి. కాని యభిమన్యుఁడు గూడ నచ్చటి చిత్రముం జూచియుండినఁ బరితృప్తిఁ బొందియుండును. సుభద్రయుఁ బరాభవ నిర్విణ్ణములయిన బలభద్రాదుల మోములఁ జూచి సంతసించియుండును.

క॥ మాతండ్రులు నెల వొసఁగమిఁ । జేతస్సంశయము గలుగఁ జేయుట బంధు
వ్రాతవధం బని యెంచుటఁ । జేతులకుం దీటుదీరఁ జేయకయుంటిన్. 1

దీనితో నేమిపనియున్నది? మనకుఁ గార్యసిద్ధి ప్రధానము. ఇదియెల్ల మాతల్లి సుభద్ర మొదలగువారికి విన్నవించెద. అదె కళ్యాణ మంటపాభ్యర్ణమున నెల్లరు నుండిరి.

(సుభద్ర మొదలగువారు కళ్యాణమంటప సమీపమునఁ బ్రవేశించుచున్నారు.)

ఘటో — (సమీపించి హిడింబాసుభద్రలకు నమస్కరించుచున్నాఁడు.)

సుభ — ఘటోత్కచా! నీవు సుఖముగావచ్చితివే! నీవు వెళ్లినప్పటినుండియు నేమి గందరగోళము పొసఁగినదో యని మేమందఱము మిక్కిలి భయపడుచుంటిమి. కాని నీవువచ్చి కన్నుల కగపడ మాచింత యంతయుఁదీరె.

ఘటో — అమ్మా నిజముగా గంద్రగోళములే జరిగినవి. ఆచమత్కారమును జెప్పెదను వినుము. నేను మరలి ద్వారకాపురమున కేగి శశిరేఖాకృతి వహించి శయ్యపై నుండ ననుందోకొని లక్ష్మణునికిం బెండ్లి సేయ నుద్యోగించిరి.

సుభ — (నవ్వి) బాగు, బాగు. తరువాత

ఘటో — నే ననేకవికృతరూపములఁ దాల్చి కొంతతడవు లక్ష్మణుని భయపెట్టి తుదకు నిజరూపముతో నెల్లవారిం గాందిశీకులఁ జేసితి.

సుభ — అప్పు డచ్చటివా రెవ్వ రెవ్వ రేమనుకొనిరి?

ఘటో—

సీ. ప్రాణంబులుండిన బలుసాకుఁ దినవచ్చుఁ బోదమురండను భూసురులును
గడగడవడఁకి యిక్కడనున్నఁ బనిగాదు పదుఁడుపదుండను పార్థివులును
దిక్కుమాలిన పెండ్లి యెక్కడదాపించెఁ జీ పదుండను వెలచేడియలును
ఏపాపమోకాని యీవేళ నెత్తులపాలైతి మనిపొరు పౌరజనులు
గీ. హా! యనెడివారు దైవమా! యనెడివారుఁ బ్రాణములుపోయెననువారు బడలువారుఁ
ద్రొక్కుడులఁ బడువారును బొక్కువారు నైరి ద్వారవతీపురి నట్టివేళ. 2

సుభ—సుయోధనుఁడేమయ్యె?

ఘటో—ఉ. చెట్టొకపిట్టయైచనిరి సేనలవారలు త్రోవఁగానకే
చుట్టము లెల్లదిక్కులకుఁ జోద్యముగాఁ బరువెత్తి రాతఁడుం
బట్టువశంబుగా కడలి పాఱె బలంబున విజ్జివీగునా
దిట్టరు లుర్విపైఁబడిరి దిబ్బునదిబ్బునఁ జాపచుట్టగన్. 3

అదుగో బలరామకృష్ణులు వచ్చుచున్నారు. వివాహమింకఁ దడవు సేయఁజనదు.

[బలరామకృష్ణులు ప్రవేశించుచున్నారు]

ఘటో—మామగారూ! దయచేయుఁడు.

కృష్ణ—అమ్మా! సుభద్రా! ఇటురమ్ము.

సుభ—[అన్నలకు నమస్కరించి నిలువఁబడియున్నది.]

బల—ఉ. చెల్లెల! దూరమెంచ కిటు చేసినవాదగు చెడ్డచేఁత నీ
యుల్లమునందలంపక సముత్సుకవై యభిమన్యు పెండ్లి రం
జిల్లఁగఁజేసి ద్వారకను జెంది సుఖంబున నుండుమమ్మ నీ
తల్లడపాటుమానిచి హితంబొనగూర్చెద నెల్లభంగులన్. 4

సుభ—అన్నయ్యా! నేనొకప్పుడు మీయాజ్ఞ నతిక్రమించిన దాననా! దుర్యోధనుని చెడ్డతనము నన్నింతవఱకుఁ ద్రిప్పినది. కాలవశంబున వచ్చినదానికిఁ దలపోయనేల!

కృష్ణ—సుభద్రా! మనుష్య ప్రయత్న మెట్లున్నను దైవసంఘటనము న్యాయమార్గమున నడచును.

బల—అబ్బాయీ! అభిమన్యుఁడా! యిటురమ్ము.

అభి—[సమీపించి మామలకు నమస్కరించుచున్నాఁడు.]

కృష్ణ—పెండ్లి కుమారుఁడు గాఁబోలు. [నవ్వుచున్నాఁడు]

బల—అబ్బాయీ!

ఉ. దైవవిధాన మెన్నకయె తప్పఁగఁజేయఁ దలంప నెట్టివా
కావర మొప్ప మిమ్ము దొరఁగన్నిఁక నాఁడి సుయోధనాత్మజ
న్భావజమోహపూర్ణఁ దలఁచి పట్టి నొసంగెద నంచుఁ బల్కితి
న్నా వెడచేష్ట నీమనమునం దలపోయకు మెక్కునాఁటికిన్. 5

అభి— మామయ్యా! నేను శశిరేఖనై యింతదవ్వు నడచినవాఁడను కాను. మాయ పన్నినను యవమానవాక్యములు నాకు హృదయశంకువులై తాపముంజేసి యిట్టి నేరమిఁ జేసితిని. క్షమింపుఁడు.

కృష్ణ— అబ్బాయీ! నీసాహసమునకు మెచ్చితిని. నీకోరిక సఫలమయ్యె.

బల— అమ్మా! శశిరేఖ! ఇటురమ్ము.

శశి— [నమస్కరించుచున్నది]

కృష్ణ—

క. పట్టిన పట్టానఁగూడెం బట్టీ! నీమేనబావ భావజసముఁ డే
పట్టి సుఖించుము విధి నీ పట్టయ్యె న్నేను కార్యపరుఁడౌటఁగదా. 6

శశి— [తలవంచుకొనుచున్నది]

బల— అమ్మా! లోకమునఁ దల్లిదండ్రులు తమపిల్లల ముద్దుముచ్చటలు తీర్తురు. నేనట్టివాఁడఁగానైతి. నీవు నాయుద్దేశమునకు వ్యతిరేకించినను న్యాయమార్గముం నడచుటచే దైవము నీకు సహాయుఁడాయెను. ఎల్లరును సంతసించిరి. నాకు నానందము గల్గె. నేను నిన్నుఁబెట్టిన చిక్కులు మాత్రము మది నుంచకుము. కార్యసిద్ధికి సంతసింపుము.

ఘటో— నే నిదివఱకే యింద్రాదుల కడకు శుభలేఖఁ బంపితి. దైవ నిర్దిష్టంబగు సుముహూర్తము సమీపించుచున్నది. వారును నీపాటికివచ్చుచుందురు.

[ఇంద్రాదులు ప్రవేశించుచున్నారు.]

[బలరామకృష్ణు లెదురేగి తోడ్కొనివచ్చుచున్నారు]

కృష్ణ— అమరనాయకా! త్రిలోకనాయకుండవగు నీ యనుగ్రహమాత్రమూలముననే జనులు కృతార్థులగుదురు. నీవు స్వయముగా విచ్చేసి వివాహముఁ జేయించుచుండ నీవధూవరుల భాగ్య మేమని పొగడవచ్చును! కాదు కాదు. నీకుం బౌత్రుండగు నీతని వివాహమునకు నీవు ముఖ్యుఁడవేగదా! అర్జునుఁ డీకల్యాణమునకు రానిలోటుం దీరుటయే గాక యాధిక్యమును గలిగెను.

ఇంద్రు— వసుదేవాత్మజా! ఆదినారాయణుండవగు నీ వీపక్షమునం బసియింతు వని సకలలోకస్తవ్యంబై వన్నెకెక్కెఁగదా! మాదృశులతో లెక్కను నిండించువారుగాని కార్యనిర్వాహణధూర్వహులుగారు. అర్జునుండు కార్యవశంబున నమరావతి నుండవలసివచ్చె. సర్వకార్యములకు నీవుండ నెవ్వరులేని లోటు నెన్నఁడుం గలుగదు.

బల — దేవేంద్రా! ఈపుట శ్రీకృష్ణుని కతంబున యుష్మద్వృష్ణులెల్లరును ముదంబున విచ్చేసి నిర్వహింపఁదగిన యీపరిణయోత్సవము వైకల్యముదీరి శోభిల్లుచుండె.

ఇంద్రు — ఔను. ఇతని సామర్థ్య మనిర్వచనీయము. ఇఁక నాలసింపనేల? వీరికిం బాణిగ్రహణోత్సవముం జరుపుఁడు. ఇదె పారిజాత మాలికలు. వధూవరుల కంఠముల నుంచుఁడు.

(బలభద్రుని కిచ్చుచున్నాఁడు)

బల — (శశిరేఖం జేరఁదీసి) అమ్మా! ఈయభిమన్యుఁడు నీకు దైవము; కష్టసుఖములయం దనుకూలవయి యీతనికి నీడవలె నుండుము. (శశిరేఖచేయి యభిమన్యునిచేతిలో నుంచుచున్నాఁడు, నేపథ్యమున మంగళధ్వనులు)

ఉ. ఓభరతాన్వవాయమణి! యోయభిమన్యుకుమార! నీవు నీ
శోభనగాత్రి నిచ్చిత నసుప్రియఁగాఁ దలపోసి ధర్మస
ద్వైభవ మీసతిం గలసి వారకచేయుము దీనితప్పు నీ
వే భరియించి సౌఖ్యమున నేలుము వేఱెకఁ జెప్పనేటికిన్. 7

(వధూవరులు పుష్పమాలిక లొండొరులు వైచికొనుచున్నారు, దేవదుందుభులు మ్రోయుచున్నవి, పుష్పవర్షము గురియుచున్నది)

రేవ — (సుభద్రనుద్దేశించి)

సీ. గారాబముగఁ బెంచినార వీ కన్నియ యెఱుంగదు పాతివ్రత్య మింతయైన
నిదె భారము సుమ్ము నీటుచు ముంచెదో పాలముంచెదవో యీ బాలనింక
మాయ తెలియంగదు మర్మ మెఱుంగదు నెరవైన బుద్ధులఁ గఱపుమమ్మ
లాలిత్యగా నీవు లాలించి పెంచుమా నామాటగా దీనిఁ బ్రేమఁ గనుము
గీ. జ్ఞాన మొనగూడు టాదిగాఁ జాన నీదు। నందనునె కోరినందు నానందమెసఁగ
దీని యభిలాష నొనగూడె మానవులకు। నెల్లవారికి మనము రంజిల్లె నేఁడు. 8

సుభ — వదినా! ఇప్పుడు క్రొత్తగాఁ జెప్పనేల, నేనెత్తి పెంచిన పిల్లగాదా?

రేవ — (అభిమన్యునుద్దేశించి)

క. ఎన్ని తెలుంగుల నైనన్। నిన్నే వరియించె నట్లు నేఁడొనగూడెం
గన్నియ నైనెనదిన యను। సన్నిభగాఁ దలఁచి యేలు సద్గుణవిభవా. 9

అభి — నాకోరికయూ నట్టిదియేగదా వేఱెచెప్పనేల?

రేవ—

గీ. తరుణిరో ప్రాణనాథుఁడు దైవమనుచుఁ । దలఁచి యాతండు కోపింప నలుగబో
యత్తమామలయెడఁజాల బత్తిగలిగి । పుట్టినింటికి వన్నెయఁ బెట్టుమమ్మ

బల—(వధూవరులచే నింద్రాదులకును గృష్ణునకును నమస్కరింపఁజేయుచున్నాఁడు)

కృష్ణు—అన్నయ్యగారికి నమస్కరింపుఁడు.

(వధూవరులు బలరామకృష్ణులకు నమస్కరించుచున్నారు)

బల—ఘటోత్కచునికి నమస్కరింపుఁడు.

అభి—(నమస్కరించుచున్నాఁడు)

శశి—(సిగ్గుచే దూరముగా నిలువఁబడుచున్నది)

సుభ—(నవ్వుచు) అమ్మా! బావగారనియా దూరముగ నిలువఁబడితివి. పెండ్లి దప్పులేదు నమస్కరింపుము.

(తీసికొనిపోయి నమస్కరింపించుచున్నది)

ఇంద్రు—

చ. ఒకపరిఁగోరి యన్యులను నొల్లక కష్టసుఖంబులేని యొం
డొక యనురాగము న్మదిఁ బొసంగఁగఁజేసి హితంబుఁగొంటివో
చకితమృగాక్షి! లోకమునఁ జానలు నీదగు సద్గుణాళి నే
ర్చుకొనవలెన్ హితుండగు వరుంగొని సౌఖ్యముఁ జెందునిచ్చలున్
అభిమన్యుకుమారా! మఱియు నీ కేమి ప్రియముగావలెను?

అభి—దేవర యనుగ్రహమున సర్వముం జేకూరె. ఐన నీభరతవాక్య మగుఁగాక.

మత్తకోకిల.

ధారుణీధవు లెల్ల ధర్మనిధానరక్తులు గావుతన్
సార మెంతురు గాతఁ బండితసార్వభౌములు వాక్కులన్
వైర మూనక ప్రేమ నొండొరు వాంఛ సేతురు గావుతన్
భూరిసంపదలన్ జనంబులు పూనియుందురు గావుతన్.

గద్య. ఇది శ్రీమన్మంత్రి ప్రెగడ వంశపయఃపారావార రాకాసుధాకర రాఁ దాంకిత భుజంగరాయామాత్యపౌత్ర హారితసగోత్ర పవిత్ర దుర్గా మల్లిఖ ప్రసాదరాయ వరపుత్ర శ్రీమార్కండేయ వరప్రసాద జనిత కవితా ధా ...భజనవిధేయ భుజంగరాయ నామధేయ ప్రణీతంబైన శశిరేఖానా మందు పష్ఠాంకము సర్వము సంపూర్ణము.

12 గజల్ ఫారసీమట్టు. హిందూస్తాని తోడిరాగము - ఏకతాళము.